



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 27-4-2025 పేజీలు: 14

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




## డాక్టర్లు భవిష్యత్ అవసరాలను గుర్తెగాలి: చంద్రబాబు




(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో కేజీహెచ్ అత్యంత పురాతనమైన వైద్యశాలగా గుర్తింపు తెచ్చు కుందని చంద్రబాబు తెలిపారు. ఇక్కడ వైద్యుల అనుభవం కలిగిన వారిని, అందువల్లే రోగులకు సరైన వైద్యం లభిస్తుందని చెప్పారు. వచ్చే 10 ఏళ్ల కాలంలో రోగులు ఏ విధంగా ఉంటారన్న అంశంపై అధ్యయనం చేయాలని, నాటి వైద్య అవసరాలను ఇప్పటి నుంచే తెలుసుకోవాలని ఆయన సూచించారు. 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 2047 నాటికి తెలుగు ప్రజలు ఉన్నత స్థితిలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ మహనీయులు చదివిన కేజీహెచ్ లో తాను ఒక మంత్రిగా వచ్చి ప్రసంగించడం గర్వకారణం (తరువాయి 2వ పేజీలో)

### డిప్యూటీ మేయర్‌పై
## అవిశ్వాసం నెగ్గింది


2వ పేజీలో

## 12,138 మందికి మత్స్యకార భృతి

రూ.24.27 కోట్ల చెక్కును అందజేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్


2వ పేజీలో

## కూటమిలో
# కల్లోలం

- ఎమ్మెల్యేల మధ్య చిచ్చురేపిన వైజాగ్ ఫిల్మ్ సొసైటీ వ్యవహారం
- గంటా వర్సెస్ విష్ణుకుమార్‌రాజు
- భీమిలి పరిధిలో అంశంపై కలెక్టర్‌కు లేఖ ఇవ్వడంపై గంటా ఫైర్
- ఆ లేఖపై టీడీపీ ఎమ్మెల్యేలు సంతకాలు చేయడంపై అసహనం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాపై కూడా ఆగ్రహం

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

కూటమిలో కల్లోలం రేగింది. టీడీపీ, బీజేపీల మధ్య విభేదాలు బయటపడ్డాయి. వైజాగ్ ఫిల్మ్ సొసైటీ లీజు వ్యవహారం టీడీపీ, బీజేపీల మధ్య అగ్గిరాజేస్తోంది. భీమిలి పరిధిలో అంశాన్ని తన దృష్టికి తీసుకురాకుండా కలెక్టర్‌కు లేఖ ఇవ్వడంపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఫైర్ అయ్యారు. జీవీఎంసీ వద్ద నడి రోడ్డు మీదే గంటా.. విష్ణుకుమార్‌రాజును నిలదీశారు. తన నియోజకవర్గంలో వేలు పెడితే సహించేది లేదని అందరి ముందు హెచ్చరించారు. అంతటితో ఆగకుండా తన సొంత పార్టీ ఎమ్మెల్యేలను సైతం విడిచి పెట్టలేదు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కావచ్చు, పార్టీ అధ్యక్షుడు కావచ్చు.. ఎవరైనా సరే ఊరుకునేది లేదని అసహనం వ్యక్తం చేశారు.

### అగ్గిరాజేసిన ఫిల్మ్ నగర్ భూములు

విశాఖ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌కు గత ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించింది. దీనిపై అనేక వివాదాలు ఉండడంతో ప్రభుత్వంతో అప్పట్లో లీజు ఒప్పందాలు జరగలేదు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఈ ఫిలింనగర్ సొసైటీని తన హస్తగతం చేసుకుంది. అధ్యక్షుడి నుంచి సభ్యుల వరకు అందరూ వైసీపీ నాయకులతో సొసైటీ నిండిపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఫిలింనగర్‌ను ఖాళీ చేయాలని కూటమి పెద్దలు వైసీపీ నేతలకు హుకూం జారీ చేశారు. దీంతో వైసీపీ నేతలు సెంటర్ నుంచి బయటకు వచ్చారు. ఇపుడు కూటమి నేతలు వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌పై పెత్తనం చెలాయించడానికి సిద్ధమయ్యారు. దీనికి అధ్యక్ష పదవి కోసం బీజేపీ, టీడీపీ ప్రజాప్రతినిధులు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. (తరువాయి 2వ పేజీలో)



# మేయర్ ఎన్నికకు ఏర్పాట్లు సిద్ధం చేయండి

## జేసీ, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి అశోక్



**విశాఖపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక కొరకు చేస్తున్న ఏర్పాట్లలోఎటువంటి లోపాలు లేకుండా సర్వం సిద్ధం చేయాలని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూరి అశోక్ జివిఎంసి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ ను సందర్శించి ఏప్రిల్ 28వ తేదీన జరుపబోవు మేయర్ ఎన్నిక కు చేపడుతున్న ఏర్పాట్లను, తీసుకుంటున్న జాగ్రత్తల పై అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక ను ఏప్రిల్ 28వ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నిక కు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు వివరిస్తూ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశమునకు కౌన్సిల్ సభ్యులు , ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 10:30 నిమిషాలకు తమ గుర్తింపు కార్డులతో హాజరు కావాలని, ఇతరులను ఎవరినీ కూడా సమావేశంలోనికి అనుమతించబడరని తెలిపారు. సభ్యులు తమ మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవాలని సూచించారు. మేయర్ ఎన్నికకు సంబంధించిన జీవీఎంసీ అధికారిక లైవ్ టెలీకాస్ట్ లింకు అందుబాటులో ఉంచుతామన్నారు . ఎన్నిక సోమవారం జరుగబోతున్నందున ఆరోజు జీవీఎంసీలో ఫ్రీ వెహికిల్ జోన్ అయినప్పటికీ సభ్యులు, అధికారుల వాహనాలను భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా జీవీఎంసీ లోనికి అనుమతించడం జరుగునని ప్రిసైడింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి , ఎస్.ఎస్. వర్మ, కార్యదర్శి బి.వి.రమణ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.పద్మజ, ఆఫీస్ ఇంచార్జ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు సమ్మర్ కిట్స్‌ను పంపిణీ చేసిన ఎస్పీ జిందల్



**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** విజయనగరం ట్రాఫిక్ పోలీసు స్టేషనులో పని చేస్తున్న 80మంది ట్రాఫిక్ పోలీసులకు దాతల సహకారంతో సమకూర్చిన బ్యాగు, హ్యాట్ మరియు వాటర్ బాటిల్ తో కూడిన సమ్మర్ కిట్స్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ట్రాఫిక్ పోలీసు స్టేషనులో ఏప్రిల్ 26న పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – వేసవి కాలంలో మండు టెండలో ట్రాఫిక్ విధులు నిర్వహించడం చాలా కష్టంతో కూడుకున్నదన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వేసవిలో ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసుల పని గంటలను తగ్గించడంతోపాటు, కొన్ని పాయింట్లను రద్దు చేసామన్నారు. యూనిఫామ్ ధరించి, విధులు నిర్వహించే పోలీసుల పని తీరును ప్రజలు ఎప్పుడు గమనిస్తుంటారన్నారు. పోలీసులు సక్రమంగా విధులు నిర్వహిస్తే, పోలీసుల పని తీరును ప్రజలు ప్రశంసిస్తారని, అదే విధంగా విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తే, చెడ్డ పేరును పోలీసు వ్యవస్థ మొత్తానికి ఆపాదిస్తారన్నారు. కావున, విధులు నిర్వహించే సమయంలో పోలీసు సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని, చక్కని పని తీరుతో పోలీసు వ్యవస్థకు మంచి పేరు తీసుకొని రావాలని పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. వేసవిలో తీవ్ర ఎండల నుండి కాస్తా ఉపశమనం పొందడానికి దాతల సహకారంతో సమకూర్చిన హ్యాట్స్, వాటర్ బాటిల్, బ్యాగుతో కూడిన సమ్మర్ కిట్స్ను ట్రాఫిక్ పోలీసు స్టేషనులో పని చేసే, ఎఎస్ఐలు, హెచ్సీలు, కానిస్టేబుళ్ళు మరియు హెూంగార్డులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అందజేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐ ఎవి లీలారావు, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ట్రాఫిక్ ఎస్ఐలు శంబంగి రవి, ఎస్.భాస్కరరావు, ట్రాఫిక్ పోలీసు స్టేషనులో పని చేసే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# కూటమిలో కల్లోలం

## విష్ణుకుమార్ రాజు ఉత్సాహం

ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఫిలింనగర్ క్లబ్ అధ్యక్షుడిగా పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇప్పటికే నామినేషన్ కూడా దాఖలు చేశారు. అలాగే టీడీపీలో కొంత మంది ఈ పదవిని ఆశిస్తున్నారు. ఈ రెండు పార్టీ మధ్య సయోధ్య కుదరకపోవడంతో ఈ ఎన్నిక తాత్కాలికంగా వాయిదా పడింది. అయినప్పటికీ.. క్లబ్‌లో పాతుకుపోడానికి ఎవరికి వారు ప్రయత్నాల్లో మునిగితేలుతున్నారు. అయితే విష్ణుకుమార్ రాజు ఒక అడుగు ముందుకేసి ఫిలింనగర్ భూముల లీజు వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారు.

### గంటాకు తెలియకుండా..

వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌కు గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమిని 33 ఏళ్ల లీజుకు తీసుకోవాలని కూటమి నేతలు భావిస్తున్నారు. ఇందుకోసం బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఆ భూములను క్లబ్‌కు 33 ఏళ్ల లీజుకు ఇవ్వాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలాం బాల వీరాంజనేయ స్వామితో పాటు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు వినత పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంతకాన్ని తీసుకోలేదు. కనీసం లెటర్ ఇచ్చిన సంగతి కూడా గంటాకు సమాచారం కూడా ఇవ్వలేదు. ఈ వినతిపత్రంపై ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, గణబాబుతో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కూడా సంతకం చేసి ఆ లేఖను కలెక్టర్‌కు అందజేశారు. ఈ విషయాన్ని విష్ణుకుమార్ రాజు విశాఖ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ గ్రూప్‌లో తన మనుషుల ద్వారా ప్రచారం కూడా చేయించుకున్నారు. ఇపుడు ఇదే కూటమి ప్రజాప్రతినిధుల్లో అగ్గి రాజేస్తోంది.

### గంటా ఫైర్

జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానం అనంతరం ఈ లేఖ విషయాన్ని విష్ణుకుమార్‌రాజు గంటా దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో గంటా ఒక్కసారిగా ఫైర్ అయ్యారు. విష్ణుకుమార్ రాజు చూపించిన లేఖను గంటా చించేశారు. స్థానిక ఎమ్మెల్యేగా తనకు తెలియకుండా ఏ విధంగా 5 ఎకరాల స్థలం లీజు వ్యవహారాన్ని కలెక్టర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్తారని ప్రశ్నించారు. 'మనం ప్రతిపక్షంలో లేము అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం చేసినా చెల్లుతుంది. కూటమిగా ఉన్న సమయంలో బాధ్యతగా మెలగాలి' అని హితవు పలికారు. స్థానిక ఎమ్మెల్యేగా తనకు తెలియకుండా తన నియోజకవర్గంలో వేలు పెడితే సహించేది లేదని విష్ణు కుమార్ రాజుకు గంటా తేల్చి చెప్పారు. దీనిపై బీజేపీ ఎమ్మెల్యే సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ.. గంటా పట్టించుకోలేదు. ఎంపీ చెప్పిన తర్వాతే లెటర్ డ్రాఫ్ట్ చేసి కలెక్టర్‌కు పంపామని విష్ణుకుమార్ రాజు చెప్పగా గంటా మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అసలు మీ యాటిట్యూడ్ తప్పు. నాకు తెలియకుండా, నా సంతకం లేకుండా ఆ లెటర్‌ని ఎలా సమర్పిస్తారు' అని నిలదీశారు. 'పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ పల్లా శ్రీను ఎలా సంతకం పెడతాడు.. గట్టిగా ఇస్తాను' అని సీరియస్ అయ్యారు. బుద్ధి లేకుండా అందరూ ఎలా సంతకం పెడతారంటూ మిగిలిన ఎమ్మెల్యేల తీరుపైనా గంటా అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు మీదే గంటా ఎమ్మెల్యేలపై ఫైర్ అవడాన్ని చూసిన వారంతా అవాక్కయ్యారు. ఇటీవల విశాఖ నుంచి విజయవాడకు విమాన సర్వీసులు తీసివేయడంపై బహిరంగంగానే గంటా అసంతృప్తిని వ్యక్తం చేయడం పట్ల పార్టీ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తాజా వ్యవహారంలో కూడా గంటా సహచర ఎమ్మెల్యేలపై మండిపడడంతో పరిణామాలు ఎటువైపు దారితీస్తాయో అని కూటమి నేతల్లో చర్చ జరుగుతోంది.

# డాక్టర్లు భవిష్యత్ అవసరాలను గుర్తెగాలి: చంద్రబాబు

అని అన్నారు. పూర్వపు విద్యార్థులు ఇంత భవనాన్ని నిర్మించడం ముదావహం అని అన్నారు . డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ మంత్రి డోల బాల వీరాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర మెడికల్ కాలేజీ స్టూడెంట్ గా గర్వపడుతున్నానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసుపత్రుల నిర్వహణ తీసుకొచ్చారని నిర్వాహణలో అనేక మార్పులు తీసుకు వచ్చారని అన్నారు. ఈ భవన నిర్మాణానికి 10 కోట్ల రూపాయిల కార్పస్ ఫండ్ పూర్వ విద్యార్థులే ఏర్పాటు చేయడం గొప్పవిషయం అని అన్నారు. ఈ భవన నిర్మాణానికి 10 లక్షల కోట్ల రూపాయలు ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు.

## డిప్యూటీ మేయర్‌పై

# అవిశ్వాసం నెగ్గింది

**విశాఖపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో డిప్యూటీ మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారని, ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారన్నారు, ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడ మైనదని, 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారన్నారు. ఎవరు కూడా ప్రతిపాదనకు వ్యతిరేకంగా గాని, తటస్థంగా గానీ లేరన్నారు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదిండమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

# 12,138 మందికి మత్స్యకార భృతి

## రూ.24.27 కోట్ల చెక్కును అందజేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్ :** విశాఖ జిల్లాలో 12, 138 మందికి మత్స్యకార భృతిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిరా ప్రసాద్ అందించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో రూ.24.27 కోట్ల మెగా చెక్కును మత్స్య కార సంఘాల ప్రతినిధులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "మత్స్యకారుల సేవలో" పథకం 2025-26 కింద జిల్లా నుంచి 12,138 మంది లబ్ధి పొందారు. ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున మొత్తం రూ.24,27,60,000ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం నుంచి నిర్వహించిన మత్స్యకార భృతి నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు, మత్స్యకారులు భాగస్వామ్యం అయ్యారు. ముఖ్యమంత్రి ప్రసంగం, నిధుల విడుదల అనంతరం జిల్లాకు చెందిన లబ్ధిదారులకు మెగా చెక్కును జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, ఇతర అధికారుల చేతుల మీదుగా అందజేశారు. మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో కన్నా టీడీపీ ప్రభుత్వ హయాంలోనే రెండిరతలు భృతి పెరిగిందని మత్స్యకార సంఘ నేతలు కొనియాడారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** నెల్లిమర్లలోని ఈవిఎం గోదాంను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ శనివారం తనిఖీ చేశారు. ఈవిఎం గోదాం షట్టర్లకుకు వేసిన షీలును, ఈవిఎం భద్రత కోసం ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఈవిఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, తహశీల్దార్ సుదర్శనరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ భాస్కరరావు,ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ జగన్నాథరావు పాల్గొన్నారు.




## గ్రామంలో అదనపు మంచినీటి ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి



మాకవరపాలెం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : తాగునీటి కొరతను ఎదుర్కొంటున్న మాకవరపాలెంలో తాగునీటి సమస్యను అధికమిం చేందుకు సర్పంచ్ అల్లంపల్లి శిరీష నడుం బిగించారు. ఈ మేరకు కూటమి నాయకులతో అనకాపల్లిలో ఎంపీ సీఎం రమేష్ ను కలిసి అద నపు ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ, పదివేల పైచిలుకు జనాభా ఉన్న మాకవరపాలెం గ్రామంలో ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొం టున్నారన్నారు. గత పది సంవత్స రాలలో మా గ్రామం పూర్తిగా విస్తరించిందని, దానికి తగ్గట్టు నీటి స్టోరేజ్ ట్యాంకుల సామర్థ్యం కూడా సరిపోవట్లేదన్నారు. కేంద్ర ప్రభు త్వం చేపట్టిన జల జీవన మిషన్ ఇంటింటికి కుళాయిల లక్ష్యం నెరవేరాలంటే మాకు ఇంకో లక్ష యాభై వేల లీటర్ల నీటిని నిల్వ చేసు కునే నీటి స్టోరేజ్ ట్యాంక్ అవసరం ఉందన్నారు. గతంలో ఈ విషయమై పలుమార్లు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఇప్పటివరకు ఇంజ నీరింగ్ అధికా రులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు ఎంపీ నిధుల నుంచి నిధులు మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం అందించామన్నారు. అంతే కాక మాకవరపాలెంలో షెడ్యూల్డ్ కుల స్తులు ఎక్కువగా నివసిస్తున్న అంబే ద్కర్ కాలనీలో లైబ్రరీ సౌకర్యంతో కూడిన కమ్యూనిటీ హాలుగాని లేదా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం గానీ రెండిట్లో ఏదో ఒకటి మంజూరు చేయవలసిందిగా ఎంపీని కోరామన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అడిగర్ల రాంబాబు, కార్యదర్శి బాబురావు, గ్రామ పెద్దలు అల్లంపల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

## ఏడాది కాలంలో రూ. 90 కోట్లతో అభివృద్ధి పనులు



నర్సీపట్నం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:నర్సీపట్నం మండలం వేములపూడిలో రూ.164.02 లక్షలతో కేజీబీవీ పాఠశాలలో నిర్మించనున్న అదనపు తరగతుల భవనాల కోసం స్పీకర్ చింతకా యల అయ్యన్నపాత్రుడు శంకుస్థా పన చేశారు. టిడిపి నాయకులు బొలెం రాంప్రసాద్ ఆధ్వర్యంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడ గారికి భాజా భజంత్రీలతో. మహిళా మణు లచే దారి పొడుగునా పూలజల్లుల తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ మాట్లాడుతూ నియో జకవర్గానికి ఏడాది కాలంలో రూ. 90 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధుల కేటాయిం పుకు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ల సహకారం ఎంతో ఉన్నదన్నారు. ప్రతి ఏడాదికి రూ. 100 కోట్ల చొప్పున నిధులు అందితే, నాలుగేళ్లలో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపేందుకు అవకాశం ఉంటుం దని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఏరియా ఆసుపత్రి తీవ్రంగా నష్టపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఆసుపత్రిని పునరు ద్ధరించేందుకు తాను కృషి చేస్తు న్నట్టు చెప్పారు. త్వరలోనే ఆసుపత్రి పడకల సంఖ్యను 150 నుంచి 200కి పెంచే చర్యలు తీసుకుం టున్నట్లు వెల్లడించారు. వేముల పూడి పీహెచ్సీ (పి హెచ్ సి )లో కూడా30 పడకల సంఖ్య పెంచేం దుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నియోజకవర్గ ప్రజల దీవెనలతోనే పవన్ కల్యాణ్ నాయక త్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.రూ. 21 కోట్లతో బైపురెడ్డి పాలెం వంతెన నుంచి కోటవురట్ల మండలం కొత్తూరు వరకు పక్కా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూ రయ్యాయని తెలిపారు.

## కేజీబీవీ జూనియర్ కళాశాల నూతన భవనాల కోసం శంఖుస్థాపన



నర్సీపట్నం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్: నాతవరం మండలం మర్రిపాలెంలో రూ.168.03 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతుల భవనాల కోసం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఏడాది కాలంలో నియోజకవర్గంలో రూ. 90 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధుల కేటాయింపుకు గౌరవ నేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ల సహకారం ఎంతో ఉన్నదన్నారు.

# చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ వెతలు..

### వెంటాడుతున్న విద్యుత్ టాన్స్ఫార్మర్ సమస్య..

### పట్టించుకోని అధికార యంత్రాంగం..

### షార్టు సర్క్యూట్ జరిగితే బాధ్యత ఎవరిది..?



(విశాఖపట్నం/చోడవరం/మేజర్న్యూస్)

చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి విద్యుత్ సమస్య వెంటాడుతుంది.. విద్యుత్ వాడకం తగ్గట్టుగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేయాల్సి ఉండగా ఆ దిశగా అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం ఆందోళన కలిగిస్తుంది. ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాతో పనిచేసే పరికరాలు ఉపయోగించేటప్పుడు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఏసీలు, ఆపరేషన్ దియేటర్లలో ఉపయోగించే మిషన్లు వాడకంలో విద్యుత్ సరఫరా సమస్య ఏర్పడి అవికాస్త మోరాయిస్తున్నాయి. ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఆసుపత్రి వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని పరిశీలించిన విద్యుత్ పరిశీలకులు సూచించారు. అయితే ఆ దిశగా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమ వుతున్నాయి.. వాస్తవానికి ఈ సమస్యను ఆసుపత్రి వర్గాలు జిల్లా వైద్య శాఖ అధికారి దృష్టికి తీసుకువెళితే.. వారు ప్రభుత్వానికి నివేధించి ఏపీఈపీడీసీఎల్ ద్వారా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాల్సివుంది. దీనిపై అధికార యంత్రాంగం దృష్టి సారించక పోవ డంతో ఆసుపత్రిలో రోగుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి దాపురించింది. వాస్తవానకి చోడవరం ప్రాంతానికి ఇదే పెద్ద ఆసుపత్రి.. స్థానికులే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల పేద ప్రజలకు, ఈ ఆసుపత్రే శరణ్యం.. నిత్యం వందలాదిగా రోగులు వారి చికిత్స నిమిత్తం ఈ ఆసుపత్రికి వచ్చి పోతుంటారు. తీవ్ర ఆనారోగ్య సమస్య ఉన్నవారు ఆసుపత్రిలో ఆడ్మిట్ అయి,, తగ్గిన తరువాత డిస్చార్జ్ అవుతుంటారు. గైనిక్ విభాగంకు సంభందించి డెలివరీలు కూడా అధికంగా జరుగుతుంటాయి. దీంతో గర్బిణీలు, బాలింతలు, పసికందులు ఈ ఆసు పత్రిలో నిత్యం ఉంటారు. ఇక్కడ పలు శస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తుంటారు. 24 గంటలు రోగులకు సర్వీస్ అందిస్తున్నటువంటి ఆరోగ్య ప్రధాయిని ఐన ఈ ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా ఇబ్బందిలేకుండా జరగాలి. కానీ ఇక్కడ వాడకంకు తగిన విధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లేపోవడంతో విద్యుత్ దీపాలు వంటివి వెలిగి ఆరడం, విద్యుత్ వాడకంతో పనిచేసే ఏసీలు వంటివి పనిచేయకపోవడం జరుగుతుంది. ఇది కొంతకాలంగా జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం మౌనం వహించడంపై ప్రజలు, ఆసుపత్రికి వచ్చే రోగులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రమాదం జరిగితే ఏవరిది బాధ్యత..?

ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గతంలో పలు ఆసుపత్రుల్లో షార్ట్ సర్క్యూట్ జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల పలు కార్పొరేట్ ఆసుపత్రిల్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదాలు సం భవిం చాయి. ప్రభుత్వ ఆసుపత్రుల విషయానికి వస్తే.. ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద ప్రసూతి ఆసుపత్రి ఆయిన విశాఖపట్నం విక్టోరియా జనరల్ (ఘోషా) హాస్పటల్లో గతంలో షార్ట్ షర్క్యూట్ అయిన ఘటనలు ఉన్నాయి. ఫలితంగా ఆ హాస్పటల్లోని ఒక విభాగం, అక్కడ మిషన్లు పూర్తిగా దగ్ధమైపోయాయి.. విశాఖ సిటీ కావడంతో అప్పటికప్పుడు ఆగ్రిమాపక సిబ్బంది రంగంలో దిగి వాటిని అదుపుచేసినప్పటికీ లక్షలాది రూపాయలు నష్టం చవిచూడాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఆసుపత్రిలో పోగను పీల్చడం కారణంగా పసికందులు ఆపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. అప్పటికప్పుడు అంబులెన్స్ల్లో ఘోషా ఆసుపత్రికి సమీపంలో ఉన్న కింగ్ జార్జి హాస్పటల్ ( కేజీహెచ్) కు తరలించి అవసరమైన చికిత్స అందించడంతో ప్రాణాపయస్థితి నుంచి పిల్లలు భయటపడ్డారు.. ఇటువంటి ఘటనలు దృష్టిలో ఉంచుకుని చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే విద్యుత్ టాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయకపోతే.. షార్ట్ సర్క్యూట్ జరిగి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాద్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చేతులుకాలిన తరువాత ఆకులు పట్టు కున్న ఎటువంటి ప్రయోజనం ఉండదని, ముందుగా తేరుకుని సమస్య పరిష్కార దిశగా వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కిమిడి



**చీపురుపల్లి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొల్పేందుకు శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎచ్చెర్ల మండలం, బుడగుట్లపాలెంలో హెలిప్యాడ్ వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పుష్పగుచ్చంతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకార చేయూత పథకం పేరుతో మత్స్యకారులకు రూ.20 వేల చొప్పున ఆర్థికసాయం అందించనున్నారు. పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది.

## సీఎం చంద్రబాబుకి స్వాగతం పలికిన నాగార్జున



**చీపురుపల్లి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంతి నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జిల్లా కిమిడి నాగార్జున ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొల్పేందుకు శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎచ్చెర్ల మండలం, బుడగుట్లపాలెంలో హెలిప్యాడ్ వద్ద టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున పుష్పగుచ్చంతో ఘన స్వాగతం పలికారు.

## వైసీపీ కౌన్సిలర్లు అందరూ వెనక్కి రావాలి: శంభంగి



**బొబ్బిలి, ఏప్రిల్ 26: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ పై తెలుగు దేశం పార్టీ పెట్టిన అవిశ్వాసం నెగ్గుతామని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీలు మారడం రాజులకు వెన్నతో పెట్టిన విద్య అని శంభంగి ఎద్దేవా చేశారు. అలాగే వైసిపి బీఫార్మ్ పై కౌన్సిలర్ గా గెలిచిన వారు అదేవిధంగా గెలిచి పార్టీలో చేరిన కౌన్సిలర్లు అందరూ తిరిగి వైసిపి పార్టీ కి మద్దతుగా నిలవాలని, బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శంబంగి వెంకట చిన్న అప్పల నాయుడు తెలిపారు. కూటమి కి బలం లేకపోయినా చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టినప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో మద్దతు ఇవ్వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడం జరిగిందని, సోమవారం దానిపై తీర్పు వస్తుందని తెలియ జేశారు. అంతేకాకుండా పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేయకుండా విప్ జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఎవరైనా పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వెళితే, వారి సభ్యత్వం రద్దు అవుతుందని అన్నారు. ఈ నెల 29న జరిగే అవిశ్వాస తీర్మానంలో వైసీపీ తప్పకుండా విజయం సాధిస్తుందని తెలియజేశారు. వైసీపీకి వ్యతిరేకంగా వెళ్లాలనుకున్న కౌన్సిలర్లు అందరూ వెనక్కు వచ్చి, పార్టీ నిర్ణయం ప్రకారం నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవిశ్వాస తీర్మానంలో విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

## మద్యానికి బానిసలవ్వొద్దు: ఎక్సైజ్ సీఐ



**చీపురుపల్లి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:** మద్యానికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి సూచించారు. స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో గల ఆటో స్టాండ్ వద్ద ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు , స్థానికులకు మద్యం అలవాటు వలన జరిగే నష్టాలను వివరిస్తూ శనివారం చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు నడుపుతున్న డ్రైవర్లు ప్రత్యేకించి మద్యం సేవించడం వలన వారి ఆరోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా అధికమవుతాయని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు సైతం ప్రమాదం బారిన పడే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మద్యం సేవించడం వలన వారి జీవితాలతో పాటు వారిపై ఆధారపడ్డ వారి జీవితాలు కూడా రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గిరీష్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీస్ సోదాలు



**చీపురుపల్లి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:** దేశంలో నెలకొన్న శాంతి భద్రతల దృశ్య చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఎల్ దామోదర్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం పట్టణంలో సోదాలు నిర్వహించారు. పట్టణ పరిధిలోని లావేరు రోడ్డులో వాహన తనిఖీలను ముమ్మరం చేస్తూ రికార్డును పరిశీలించారు. అంతేకాకుండా వ్యక్తుల వారీగా వారి వారి వివరాలను సేకరించి చర్యలు చేపడుతున్నారు . రోడ్డుకు ఇరువైపుల బారికెడ్లను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే పట్టణ పరిధిలోని పలు లాడ్జిలలో రికార్డును పరిశీలించి నివాసం ఉంటున్న వారిని వ్యక్తులు వారీగా ప్రశ్నిస్తూ వారి వివరాలు సేకరించి సంబంధిత యజమానులకు తగు సూచనలు చేస్తున్నారు. అనుమానితులు ఎవరైనా లాడ్జిలకు నివాసాల కోసం వస్తే సమాచారం అందజేయాలని సంబంధిత లాడ్జి మేనేజర్లకు సూచించారు.




## అభివృద్ధి సాధనలో జిల్లాను ఆదర్శంగా నిలపాలి: కలెక్టర్ అంబేద్కర్




**నెల్లిమర్ల, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** అభివృద్ధి సాధనలో జిల్లాను ఆదర్శంగా నిలపాలని, తలసరి ఆదాయాన్ని పెంచడం ద్వారా జిల్లా ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో నెల్లిమర్ల నియోజకవర్గంలోని క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సృజనాత్మకంగా ఆలోచించి, వినూత్నంగా గ్రామస్థాయి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. జిల్లా తలసరి ఆదాయాన్ని పెంచే మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. మన జిల్లా పరిస్థితులను బట్టి ప్రాథమిక రంగంలోనే ఎక్కువ అభివృద్ధిని సాధించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమి జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాలు వరకు అందుబాటులో ఉందని, కానీ ప్రస్తుతం లక్షా,80 వేల ఎకరాలు మాత్రమే సాగు అవుతోందని, మిగిలిన భూమిని దశలవారీగా సాగులోకి తీసుకురావాలని సూచించారు. వివిధ రకాల పంటలు, అంతర్ పంటలను సాగు చేయాలని చెప్పారు. ఉద్యాన, వాణిజ్య పంటల సాగును విస్తరించడం, ఉత్పత్తిని, ఉత్పాదకతను, నాణ్యతను పెంచడం పై దృష్టి సారించాలని సూచించారు. రబీలో సాగును పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. గుడ్లు, పాలు, మాంసం ఉత్పత్తిని ఎగుమతి చేసే స్థాయికి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో ప్రతి మండలంలో ఒక పౌల్ట్రీ ఫారాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, మాంసం, గుడ్ల ఉత్పత్తిని పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలో సగటున రోజుకి 6 లక్షల లీటర్ల పాలు మాత్రం ఉత్పత్తి అవుతుండగా, వినియోగం మాత్రం 10 లక్షల లీటర్లు వరకు ఉందన్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు పశు సంపద పెరుగుదలకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. అందుబాటులో ఉన్న చెరువుల్లో చేపల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. సేవా రంగం అభివృద్ధిలో కూడా జిల్లాలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, భోగాపురం విమానాశ్రయం ఏర్పాటైతే టూరిజం అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం కూడా వృద్ధికి అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా గ్రామ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. మండల, గ్రామ స్థాయి అధికారులంతా ఈ ప్రాంతాన్ని తమ సొంత ప్రాంతంగా భావించి, వినూత్నంగా ప్రణాళికలను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి బాలాజీ మాట్లాడుతూ విజన్ ప్లాన్ లక్ష్యాలను, జీడీపీ, జీవిఎలను వివరించారు. పది సూత్రాలను వాటిని సాధించేందుకు మార్గాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు.

వ్యవసాయశాఖ జేడీ వి.టి.రామారావు, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ వై వి రమణ, ఉద్యానశాఖ డిడి ఏవిఎస్వి జమదగ్ని, ఏపీఎంఐపి పిడి పివిఎస్వి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తమ శాఖా పరమైన అంశాలను, సాధించాల్సిన లక్ష్యాలను వివరించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజేశ్వరి, ఆర్డీవో సత్యవాణి, ప్రకృతి వ్యవసాయం డిపిఎం ఆనందరావు, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఈవోపిఆర్డీలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను కలెక్టర్ తిలకించి, రైతులను అభినందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుదర్శనరావు, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, ఆర్ఐ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా 'చెరుకూరి'

**విజయనగరం టౌన్, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** జాతీయ ట్రస్ట్ 'అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి' జిల్లా అధ్యక్షులు గా ప్రముఖ వ్యాపారవేత్త చెరుకూరి నాగరాజు ను నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు జి.వేణుగోపాల్ తెలియజేసారు. శనివారం చిన్న మధ్య తరహాశాఖ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో నాగరాజు కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొండపల్లి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 52 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసిన మహనీయుడని అన్నారు. ఆయన చేసిన త్యాగఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు జరిగిందనారు. వ్యవస్థాపక అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ చెన్నయ్ లో పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహర దీక్ష చేసిన ఇల్లు ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి చేసి స్మృతి భవనంగా నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా భారతరత్న పురస్కారన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆలవెల్లి శేఖర్ ను నియమించారు. ఈ సందర్భంగా




చెరుకూరి మాట్లాడుతూ జిల్లా అంతటా సేవా కార్యక్రమంలు నిర్వహిస్తూ సంఘం బలోపేతం చేయుటకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిమ్స్ రాజు, ఆరిశెట్టి సందీప్, పూసర్ల మోహన్, కాపుగంటి శ్రీనివాస్, సముద్రాల నాగరాజు, పూసర్ల సాయి, మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే రవికుమార్

ఆమదాలవలస, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం శ్రీకాకుళం పర్యటనకు రావడంతో ఆయనకు ఆమదాలవలస ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులకు మత్స్యకార భృతి విడుదల చేస్తున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం విచ్చేశారు. హెలిపాడ్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత ఉన్నారు.



## క్రీడలతో యువతకు భవిష్యత్



ఆమదాలవలస, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:క్రీడలతో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని పుర పాలక శాఖ మంత్రి పర్సనల్ కార్య దర్శి సూరిబాబు అన్నారు. ఆమ దాల వలస పట్టణంలో ప్రభుత్వ జూ ని యర్ కళాశాల మైదానంలో టీ-20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో యువతను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు ప్రారంభించడంపై నిర్వాహకులను అభినందించారు. క్రీడలకు ఆమదాలవలస నియో జకవర్గం పుట్టినిల్లుని, ఎంతోమంది క్రీడాకారులు ఈ మైదానం నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు క్రీడారంగం ద్వారా అవకాశాలు ఉంటాయని అన్నారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతంగా జీవించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకుపోవాలన్నారు. అంతకుముందు ఇటీవల ఉగ్రవాది దాడుల్లో మరణించిన భారతీ యులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం/ఎచ్చెర్ల,ఏప్రిల్26,మేజర్ న్యూస్: రాష్ట్రంలోని మత్స్యకారు కుటుంబాల్లో పం డగ వాతావరణం నెలకొ ల్పేం దుకు శ్రీకాకుళం జిల్లా పర్య టనకు వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎచ్చెర్ల మండలం,బుడగుట్లపాలెంలో హెలిప్యాడ్ వద్ద శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్య కార చేయూత పథకం పేరుతో మత్స్యకారులకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందించ నున్నారు. పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల మేర లబ్ధి చేకూరుతుంది.



## టైక్వాండో క్రీడాకారులుతో కొవ్వొత్తులు ర్యాలీ



టెక్కలి మేజర్ న్యూస్:26ఇటీవలే కాశ్మీర్ లో గల పహల్గం లో ఉగ్రవాదులు 28 మంది భారతియులు ను కాల్చి చంపడాన్ని నిరసిస్తూ టెక్కలి టైక్వాండో క్రీడాకారులు కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించి అమరులు కు నివాళ్లు అర్పించారు, ఈ తీవ్రవాదానికి దన్ను కాస్తున్న పాకిస్తాన్ కు నిరసనగా పాకిస్తాన్ ముర్దాబాద్... అంటూ నినాదాలు చేస్తూ పాకిస్తాన్ జాతీయ జండా కు నిప్పంటించి తమ నిరసనను తెలిపారు, ఒక్కో రక్తపు బొట్టుకు ఒక్కో బుల్లెట్ తో సమాధానం చెబుతాము అంటూ తమ కోపాన్ని చూపించారు. ఈ కార్యక్రమం లో కోచ్ నర్సిపురం శేఖర్, కోచ్ సురేష్, సీనియర్ క్రీడాకారులు పడాల అక్షా, ఆరంగి సాగర్, బుడ్డ చరణ్, తపస్వి, జ్ఞనాదీప్ మోహిత్ మొదలైన వారు పాల్గున్నారు.

## తమ్మినేనికి శుభాకాంక్షలు వెల్లువ



ఆమదాలవలస, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :మాజీ స్పీకర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి మెంబర్ గా నియామకం కావడంతో పలు వురు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆద ేశాల మేరకు సీతారాంను పిఏసి మెంబర్ గా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఆమదాలవలస పట్టణంలో గల తమ్మినేని స్వగృహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి శుక్రవారం అభినందనలు తెలి యజేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు, మాజీ సర్పంచ్ చల్లా సింహా చలం, సర్పంచ్ ప్రతినిధి బెండి జయరాం, గొంటి కృష్ణ, రెడ్డి నరసింగరావు, ఇప్పిలి శ్రీను తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉగ్రదాడిపై ఐతమ్ దిగ్భ్రాంతి



టెక్కలి మేజర్ న్యూస్:26

జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి జరిపిన సంఘనలో 26 మం ది ప్రాణాలు కోల్పోవడం పట్ల టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించినట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంతాప సభలో ఇన్చార్జ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రమణ, సివిల్ హెచి డి డాక్టర్ పి.దినకర్ ఎన్సిసి విభాగం పిఒ ఎస్. వి. మారుతీ ప్రసాద్, అధ్యాపకులు డి.ప్రకాష్, ఎన్ ఎన్ఎస్, ఎన్ సిసి క్యేడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### దళితులు కష్ట, సుఖాలు

## కానరాని ప్రజా ప్రతి నిధులు



రణస్థలం, ఏప్రిల్ 27, మేజర్: రాష్ట్రంలో నే కాదు, దేశం మొత్తం మీద ఎక్కడ చూసిన, పలానా పార్టీ అని కాదు అన్ని పార్టీలు ప్రజా ప్రతినిధులకు కూడా కుల వివక్షతే, అగ్రవర్ణాల వారికి కష్టం వచ్చిన, సుఖం వచ్చిన, వెంటనే వాళ్ల ఇంటికి వెళ్లి, వాళ్ళ బాగోగులు అడిగి ఓదార్చుతారు, అదే ఒక దళిత యువకుడు అకాలమరణం చెందాడని తెలిసిన వాడు గుమ్మం తొక్కరు, ఎందుకు ఆ గ్రామంలో ఉన్న అగ్రనాయుకులు తోనే వాళ్లకు పని, రేపొద్దున ఎలక్షన్ వస్తే ఆ లోకల్ నాయకులుకు ప్రజాప్రతినిధులు డబ్బులు, మద్యం పంపిస్తే అందులో దళితుడు అనేవాడికి మద్యం పోస్తే సరిపోతుంది, అన్న భావన ఈ ప్రజా ప్రతినిధుల్లో బాగా నరానరాల్లో నాటుకుపోయింది. ముఖ్యంగా ఏదైనా ఎలక్షన్ వచ్చిందంటే చాలు ముందు దళితుడే జెండా పట్టుకొని ఊరేగుతాడు, ఏదైనా కొట్లాట జరిగిన దళితుడు నే ముందుకు తోస్తారు వెనక నుండి రెచ్చగొడతారు. దళిత వాడల్లో అభివృద్ధి శూన్యము. దళితుడు ఏదైనా దరఖాస్తు ఇస్తే మాత్రం పక్కన పడేస్తారు, వాళ్ళ సమస్యలు కూడా పట్టించుకోరు, ఈ కలియుగం లో కూడా ఇలాంటి వివక్షత ఉందంటే, దేశం చేసుకున్న దౌర్భాగ్యమా..! దళితుడిచేసుకున్న దౌర్భాగ్యమా...! ఇదంతా తెలియజేయటానికి కారణం ఇటీవల జనవరి, ఫిబ్రవరి మధ్య కాలంలో లావేరు మండలం, బుడుమూరు గ్రామంలో దళిత కుటుంబాలకు చెందిన వారు వరుసగా 8 మంది మరణించారు. అందులో యుక్త వయసు లో ఉన్నవారు 4 గురు మరణించారు కాని ఏ ఒక్క పార్టీ ప్రజా ప్రతినిదులు కూడా వచ్చి, పరామర్ఛించిన దాకలాలు లేవు, కొంతమంది ప్రజాప్రతినిధులకు స్వయంగా ఫోన్ చేసి చెప్పిన కూడా రాలేదు, ఇది ఈ దేశములో ఉన్న దళితులు యొక్క పరిస్థితి, ఎప్పుడు చూసిన పలానా ఇంట్లో రజస్వల వేడుకలు, నూతన గృహప్రవేశాలు, నూతన వధూవరులను దీవించుట, వాళ్లు ముత్తాత గారు చనిపోయారని వెళ్లి పరామర్శించుట ఇలా ఒక్క రోజు కాదు రెండు రోజులు ప్రతి రోజు పరామర్శలో పాల్గొంటారు. కాని దళితుడు గుమ్మం మాత్రం తొక్కరు, కావున దళితుడనే వాడు ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ప్రజా ప్రతినిధుల్లో మన స్థానం ఏంటో మనమే గుర్తెరగాలని బుడుమూరుకు చెందిన జై భీమ్ సేవా సంఘం అధ్యక్షులు కుప్పిలి అప్పన్న అన్నారు.

## మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయం

ఎమ్మెల్యే గొండు శంకర్



: గార, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గొండు శంకర్ చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజాసమస్యల పరిష్కారం కోసమే పల్లె నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలంలోని సింతువలస ప్రాథమిక పాఠశాలలో రాత్రి పల్లెనిద్ర చేశారు. అనంతరం అక్కడే కాలకృత్యాలు తీర్చుకొని అనంతరం ఉదయం చింతువలస, గౌరవని పేట ప్రాంతాల్లోని అన్ని వీధుల్లో ఎమ్మెల్యే పర్యటించారు. మురికినీటి సమస్య ప్రధానంగా ఉందని, సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా అన్ని వీధుల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. తాగునీటి పైపులు లేకపోవడంతో వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను కూడా పరిష్కరించే దిశగా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.%జూవసుఋ ఋశ్రీశ్రీఋఎ% చెరువు మినీ రిజర్వాయర్ గా అభివృద్ధి చేస్తామని అదేవిధంగా చెరువులు ఆక్రమణలను తొలగించమని రెవెన్యూ అధికారులను ఆదేశించారుఅలాగే ప్రజల నుంచి భూసమస్యలు, విద్యుత్, కాలువలు, డ్రైన్లు, రోడ్లు వంటి వాటిపై ఫిర్యాదులు అందాయని ఎమ్మెల్యే చెప్పారు. వీటికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్,రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్థానిక కూటమి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడి మానేసిన చిన్నారులపై ప్రత్యేక దృష్టి






గుమ్మలక్ష్మీపురం,ఏప్రిల్ 26,(మేజర్ న్యూస్: గ్రామాలలో బడికి వెళ్లి మధ్యలో మానేసిన చిన్నారులపై అంగన్వాడీ సిబ్బంది తోపాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, వెలుగు, ఎంఎస్కేలు దృష్టి సారించాలని భద్రగిరి ఐసిడిఎస్ సిడిపిఒ ఎన్.రాజలక్ష్మి, ఎంపీడీవో సాల్మన్ రాజు అన్నారు. శనివారం ఆమె స్థానిక ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కిషోరి వికాసంపై సమ్మర్ స్పెషల్ క్యాంపైయిన్ కార్యక్రమములో పాల్గొని మాట్లాడారు. ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కిశోరి వికాసం సమ్మర్ క్యాంపైయిన్ కార్యక్రమంపై అవగాహన పెంచుకొని ఉండాలన్నారు. గ్రామాల్లో బడికి వెళుతూ మధ్యలో మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాల్సి ఉందని పేర్కొన్నారు.కిషోర్ బాలి కలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాల ఎదిగేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు శ్రీదేవి, రేవతి, దౌలత్ వున్నీసా, నిరుపమ, ఈశ్వరమ్మ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేత



గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చిన గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరి యు కళాశాల విద్యార్థులకు శనివా రం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ప్రతిభ పురస్కారాలను అంద జేయ డంతో పాటు ఘనంగా సత్కరించా రు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాల మరియు కళాశాలలో చదివిన వి త్రివేణి ఆరు వందల మార్కులకు గాను 567 మార్కులు సాధించి గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరి గింది. ఈనేపథ్యంలో వి త్రివేణికి జిల్లా కలెక్టర్ ప్రతిభా పురస్కారంను అంద జేయడంతో పాటు ఘనంగా సత్క రించారు. అదేవిధంగా గురు కుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సంధ్యారాణిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈకార్య క్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి రమాజ్యోతి, ఉమ్మడి విజయనగరం జిల్లా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులాల సమన్వయకర్త ఎస్ రూపవతి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సి పాల్ ఎస్ సంధ్యారాణి, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# రోల్ మోడల్‌గా రూపుదిద్దుకుంటున్న కొవ్వాడ పంచాయతీ



పూసపాటిరేగ, ఏప్రిల్ 26,మేజర్ న్యూస్: కోట్ల ఇలాకాలో కొవ్వాడ పంచాయతీ మణి హారంగా రూపుదిద్దుకుంటుంది. పంచాయతీలో ఉన్న మూడు స్వర్గధామములతోపాటు హరిజన వాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహ సుంద్రీకరణ పనులతో కలిపి తన సొంత నిధులను జోడించి అక్షరాల రూ. 60 లక్షల వ్యయంతో పనులను పూర్తి చేసేందుకు పరితపిస్తున్నారు.ఆయనే మండలంలోని కొవ్వాడ పంచాయతీ సర్పంచ్,జనసేన నేత అయిన కోట్ల రఘు గా ఆ పంచాయతీ ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతున్నారు. ఇప్పటికే 2016లో రూ.20 లక్షల వ్యయంతో ప్రత్యేక స్మశాన వాటికను ఏర్పాటు చేసి ఆహ్లాదకర స్వర్గధామముగా తీర్చిదిద్దిన కోట్ల రఘు పంచాయతీని మరింత అభివృద్ధి చేసేందుకు శనివారం పంచాయతీలో ఉన్న హరిజన, బీసీలతోపాటు దేవాంగుల కోసం ప్రత్యేక స్వర్గధామములను ఏర్పాటు చేసి సుందరీకరణ పనులను నిర్మించేందుకు పలు భూమి పూజా కార్యక్రమాలను గ్రామస్తులతో కలిసి కోట్ల రఘు ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా హరిజనవాడకు కావలసిన స్వర్గధామముకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా, తర్వాత బీసీ కాలనీకి సంబంధించిన స్వర్గధామములో బోరును ఏర్పాటు చేసేందుకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అదేవిధంగా దేవాంగులకు కూడా ప్రత్యేక స్వర్గధామును నిర్మించేందుకు కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రతి స్వర్గధామములో తాగునీటి సదుపాయంతో పాటు దహనం చేసేందుకు వచ్చిన వారికి డ్రెస్సింగ్ రూములు, కూర్చునేందుకు సిమెంటు సోఫాలు, అడుగడుగునా సుందరీకరణ మొక్కల ఏర్పాటు, ప్రత్యేక గార్డెన్ వంటి సదుపాయాలను కల్పిస్తున్నట్లు జనసేత కోట్ల రఘు వివరించారు. అదేవిధంగా ప్రతి స్వర్గధాంకు సిసి రోడ్లతోపాటు పంచాయతీ కేంద్రమైన కొవ్వాడ నుంచి అనుసంధానంగా ప్రత్యేక రహదారులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కొవ్వాడ హరిజన కాలనీలో ఇప్పటికే తన సొంత నిధులతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, అంబేద్కర్ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రఘు స్పష్టం చేశారు.

ఇందుకుగాను నందనవనంగా గార్డెన్‌తో పాటు కూర్చునేందుకు సిమెంట్ సోపాలు ప్రత్యేక టైల్స్ తో పాటు సోలార్ దీపాలను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా పురాతన స్వయంభూగా వెలసిన శివలింగానికి పూజలు చేసేందుకు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రఘు స్పష్టం చేశారు. ఇందుకుగాను ఇప్పటికే భక్తుల సౌకర్యార్థం తాగునీటి సౌకర్యంతో పాటు స్వయంభు వెలసిన రుద్రుని పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు టైల్స్ ను కూడా అమర్చి వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వివరించారు.

## ఒమ్మిలో పారిశుధ్య పనులు



నెల్లిమర్ల, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: నెల్లిమర్ల మం డలం ఒమ్మి గ్రామంలో జన వాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం మాధవికి ప్రజలు ఇచ్చిన వినతులపై అధికారులు స్పందిం చారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పారిశుధ్యపనులు నిర్వహించారు. గ్రామంలో ముఖ్యంగా పారిశుధ్య పనులు, తాగునీటి నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎమ్మెల్యే చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడితే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దుప్పట్లు, చీరలు పంపిణీ



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 26 (మేజర్ న్యూస్: బ్రతకడం అంటే మన మొక్కలమే కాదు, దేవుని సృష్టి మనతోపాటు ఇతరులను, పొరుగు వారిని సృష్టించారు. ఈ మేరకు మనతోపాటు అందరిని నడిపించాలి. ప్రార్థన చేసే కంటే సహాయం చేయడమే గొప్ప కార్యక్రమం అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీ వరం అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం వృద్ధులను పేదలను తమ వంతుగా చిరు సహాయం చేయాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం సవర కలిగొట్టు గ్రామం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన వృద్ధులకు, చిన్నా రులకు చీరలు దుప్పట్లను పంపిణీ చేశారు. వృద్ధులు చిన్నారులు ఒకటేనని, మన బిడ్డలను ఎలా చూస్తామో వృద్ధులను కూడా అలాగే చూడాలని అన్నారు. వృద్ధులను ముసలితనంలో ఇబ్బందులకు గురి చేయకుండా నిరాదరణకు లోను చేయకుండా తగు జాగ్రత్తగా చూసుకుంటే జీవితంలో అందరూ పైకి ఎదగవచ్చని అన్నారు. ఈ మేరకు గ్రామస్తులు కూడా తమ తల్లిదండ్రులతో పాటు వృద్ధులను కూడా జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రామయ్య, హిస్టరీ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఏ.శ్రీవాణి, అధ్యాపకులు తులసి, సత్య రావు, చిన్నారావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు

## ప్రతిభ పురస్కారాలు

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా అందజేత



గరుగుబిల్లి, ఏప్రిల్ 26,మేజర్ న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ శనివారం ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ మేరకు మండల పరిధిలోని కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన బొంగు పవిత్ర 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరి గింది. ఈనేపథ్యంలో బొంగు పవిత్రకు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ప్రతిభా పురస్కారమును అందజేయడంతో పాటు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి రమాజ్యోతి, విశ్రాంత జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు, మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంట శ్రీరామమూర్తి, విద్యార్థిని తల్లిదండ్రులు బొంగు తిరుపతిరావు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మిరాకిల్‌లో ఘనంగా
# పట్టబద్రులు డే వేడుకలు



**పూసపాటిరేగ,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** భోగాపురం మండలంలోని ముంజేరు మిరాకిల్లో పట్టభద్రుల వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం మిరాకిల్ సంస్థ చైర్మన్ లోకం ప్రసాద్ తో పాటు విశిష్ట అతిథులుగా జేఎన్టీయూ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ కె సి బి రావు, డిఎన్ శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యాసించారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రణాళికతో కూడిన లక్ష్యాలను ఎంపిక చేసుకోవాలన్నారు. కృషి పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం మిరాకిల్ చైర్మన్ లోకం ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్జునరావు, ఏవో త్రినాధరావు, ప్రబంధుకులు వెంకట్రావు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను హత్య చేసిన కొడుకు



**పూసపాటిరేగ,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** మండలంలోని చల్లవాని తోట పంచాయితీ శివారు గ్రామమైన బోర్లు వాని కల్లాల వద్ద తనయుడు తల్లిదండ్రులను హత్య చేసిన ఘటన సంచలనాత్మకంగా మారింది. ఆస్తి తగాదాలే తల్లిదండ్రుల హత్యకు ప్రధాన కారణమని చెబుతున్నారు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం బుర్లె వాని కల్లాలు సమీపంలో తనయుడు రాజశేఖర్ బలవంతంగా వివాదాస్పద భూమి దున్నేందుకు ప్రయత్నించగా తల్లిదండ్రులు పాండ్రంకి అప్పలనాయుడు, జయ అడ్డుపడ్డారు. దీనితో తల్లిదండ్రులు, తనయుడు రాజశేఖర్ కు మాట మాట పెరిగింది. దున్నేందుకు ప్రయత్నించినా రాజశేఖర్ ను అడ్డుకునేందుకు తల్లిదండ్రులు తీవ్ర ప్రయత్నాలుశనివారం సాయంత్రం చేశారు. ఉద్రేకంతో పాటు చనికావేశంలో ఉన్న తనయుడు రాజశేఖర్ తననే అడ్డుకుంటారా అంటూ తల్లిదండ్రులు అప్పలనాయుడుతో పాటు జయను పంట పొలం లోనే ట్రాక్టర్ తోనే గుద్దించుకొని ముందుకు సాగిపోవడంతో తల్లిదండ్రులు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలంలోనే భార్యాభర్తలు ఇరువురు హత్యకు గురి కావడంతో అక్కడ ఉన్న వారిని కలిసి వేసింది. తనయుడు రాజశేఖర్‌కు తల్లిదండ్రులకు భూవివాదాలపై గత ఐదేళ్లుగా గొడవలు జరుగుతూ వస్తున్నాయి. వివాదాలు తారాస్థాయికి చేరి చివరికి తల్లిదండ్రులనే పాస్ రైకంగా దాడి చేసి ట్రాక్టర్ను గుద్దించడంతో తల్లిదండ్రులు అక్కడికక్కడే దుర్మార్గం చెందడం సంచలనాత్మకంగా మారింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రంథాలయాలను వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ :** వేసవి కాలంలో విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగంచేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి అమిటి తిరుమల ప్రసాద్ కోరారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో శనివారం ఈ నెల 28 నుంచి జూన్ 26 వరకు నిర్వహించబోయే వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువమంది పాల్గొని ఈ సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని సూచించారు. గ్రంథాలయంలో ప్రతీరోజూ విద్యార్థులకు చదవడం, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్, క్విజ్, డ్రాయింగ్, చెక్ లతోపాటు వినోదాత్మకమైన పోటీలు కూడా నిర్వహిస్తారని, ఈ పోటీల్లో పాల్గొనేవారికి జూన్ 6వ తేదీన బహుమతులు కూడా ప్రధానం చేసా మని తెలిపారు. దీనిపై ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కూడా వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సత్యవాణి కూడా పాల్గొన్నారు.

## 28 నుంచి గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం




**గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయ నగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో ఈనెల 28వ తేదీ నుంచి విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరమును నిర్వహించడం జరుగుతోందని మండల కేంద్రం శాఖ గ్రంధా లయము నిర్వాహకులు నల్ల మధు సూదనరావు తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంకు సంబంధించి న కాపీలను ఉపాధ్యాయులకు అంద జేయడంతో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్య లు చేపట్టాలని కోరడం జరిగిందని గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థు లకు ఈనెల 28వ తేదీ నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబి రమును గ్రంథాలయంలో నిర్వహిం చడం జరుగుతుందని వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష , ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఉగ్రదాడిపై కొవ్వొత్తుల ర్యాలీ



**ఆరిలోవ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** భారత దేశ అమాయక పౌరులపై పాకిస్తాన్ ఉగ్రవాద పాసవిక దాడులను ఖండిస్తూ, అమరులైన భారతీయులకు నివాళులు పదో వార్డు రవీంద్ర నగర్ లో గల సేవ స్ఫూర్తి అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో అమరులైన వారికి నివాళులర్పించి, కొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకత పాటించాలి



**మక్కువ , ఏప్రిల్ 26,(మేజర్ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అమలు చేయడంలో అధికారులు పారదర్శకత పాటించాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం నాడు మక్కువ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పనులు అమలు తీరుపై అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదన్నారు. ఈ నేపథ్యంలో పథకాలు అమలు చేయడంలో అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. ముఖ్యంగా పల్లె ప్రగతి, హరిత హారం, సముదాయ శుభ్రత, నీటి సరఫరా, పింఛన్ల పంపిణీ, గృహ నిర్మాణాలు, విద్యుత్ సరఫరా, పాఠశాలల ఆధునీకరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అవసరాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు అమలులోకి రావాలని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల నాణ్యతపై మంత్రివర్యులు అధికారులను ప్రశ్నించడంతో పాటు పర్యవేక్షణ పెంచాలని, వాస్తవ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మండలంలో చేపట్టిన ప్రాధాన్యతా ప్రాజెక్టులపై సమయపాలనతో కూడిన కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి పరంగా ముందుకు సాగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రివర్యులు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిడి స్వరూపరాణి , తాహాశీల్దార్ షేక్ ఇబ్రహీంలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళులు



**ఆరిలోవ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో భారతీయ పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో అమరులైన వారికి ఆరిలోవ వర్కింగ్ జోనలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ఆరిలోవ ప్రెస్ క్లబ్) ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఆరిలోవ మసీదులకు సంబంధించిన పలువురు ముస్లిం సోదరులు,స్థానిక వాకర్స్ క్లబ్ సభ్యులు, పెద్ద ఎత్తున యువత ఈసంఘీభావ ర్యాలీలో పాల్గొని అమరులకు జోహార్లపించారు. అమాయకులైన పర్యాటకులను విచక్షణరహితంగా కాల్చి చంపిన ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత్ లో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలని, అప్పుడే అమరులైన వారికి మనం అర్పించే ఘన నివాళులని ముక్తకంఠంతో నినదించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో అమరుడైన విశాఖ వాసి చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నగదిలి జంక్షన్,సాయిబాబా గుడి జంక్షన్లలో మానవహారం నిర్వహించి మృతులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ వాక్ ఫర్ విక్టిమ్స్ కార్యక్రమంలో ఆరిలోవ ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు,ముస్లిం సోదరులు,వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు,అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**పార్వతీపురం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పంపిణీ చేసారు. పార్వతీపురం పట్టణం 17వ వార్డు బంగారమ్మకాలనీకి చెందిన కొమ్మాన శ్రీనివాసరావు 1,06,146 రూ,, చెక్కును ఎమ్మెల్యే విజయచంద్ర అందజేశారు. పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామానికి చెందిన చీపురుపల్లి ప్రదీప్ (డెత్) వారి తరుపున తల్లిదండ్రులకి 2,26,041 రూ,, చెక్కును ఎమ్మెల్యే అందించడం జరిగింది. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించి సరైన వేతనం పొందండి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు సమయపాలన పాటించి సరి అయిన వేతనం పొందాలని పార్వతీ పురం మన్యంజిల్లా డుమా అసి స్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ గుంట్రెడ్డి శ్రీహరిరావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామ పంచా యతీలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొన్న వేతనదారులకు సంబంధించిన మస్టర్లను పరిశీలించారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణకు తగు సూచనలు సల హాలను అందజేశారు. అనంతరం ఏపీడీ శ్రీహరిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన గరిష్ట వేతనం వచ్చేలా వేతన దారులు పనులు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. మస్తర్లు నిర్వహణ, పనులకు వచ్చే వేతన దారుల హాజరును ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాల్సి ఉందని క్షేత్ర సహాయకులు సూర్యనారాయణకు తెలియ జేశా రు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో వేతన దారులు ఉద యం 6 నుంచి పదిన్నర గంటల వరకు ,అదేవిధంగా మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు పనుల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. పనులు జరిగిన ప్రదేశంలో స్థానికంగా లభ్యమైన వనరులను సమ కూర్చుకుని టెంట్ లను వేసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొ నే వేతన దారులు వడ దెబ్బకు గురికాకుండా ఉండేలా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని తెలియ జేశారు. ఈపరిశీలనలో క్షేత్ర సహా యకులు నల్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన తహీసీల్దార్ చిన్నారావు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 26 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన నడుపూరు చిన్నారావు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరినీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాసిల్దార్ తో మాట్లాడుతూ, మండలంలో ఎటువంటి రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించాలని సూచించారు.

## జీవో నెం. 35ను సవరించాలి



**గరుగుబిల్లి,ఏప్రిల్ 26,మేజర్ న్యూస్:** జీవో నెంబర్ 35 ను సవరించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయ సిబ్బంది శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జీవో నెంబర్ 35 వలన ఎంతోమంది ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా పిఆర్ఎం ఈ ఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాలి అర్జునరావు మాట్లా డుతూ జీవో నెంబర్ 35 వలన ఎంతోమంది ఉద్యోగస్తులకు అన్యా యం జరుగుతుందని పేర్కొ న్నారు. ఈ ఓ పి ఆర్ డి లకు 60 శాతం ఎంపీడీవో కార్యా లయం పరిపాలన అధికారులకు 30% ఉన్న కారణంగా అన్యాయం జరుగుతోందని ఈమేరకు తక్షణమే జీవో నెంబర్ 35 ను సవరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మం డల పరిషత్ అభివృద్ధి కార్యా లయం సిబ్బంది బెంకిలి శ్రీనివాస రావు,గుంట్రెడ్డి క్రిష్ణ ప్రసాద్, రామిశెట్టి నిర్మల, అలజంగి శ్రీకాంత్, డాకోజు సూర్యప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరి ష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీ శ్వరి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామా ల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమ స్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. సమస్యలు త్వరగా పరిష్క రించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వర రావు, నాయకులు విప్లవ కుమార్, సత్యంనాయుడు ఉన్నారు.




### స్థానిక ఎన్నికల్లో శత శాతం

## విజయం సాధించాలి: మంత్రి సంధ్యారాణి



**మక్కువ, ఏప్రిల్ 26, (మేజర్ న్యూస్) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలంలో గల 21 గ్రామపంచాయతీలతో పాటు అన్ని ఎంపీటీసీలు , జడ్పిటిసితో సహా నూటికి నూరు శాతం గెలుపొందే దిశగా నాయకులు కార్యకర్తలు అడుగులు వేయాలని రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం నాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల నాయుడు అధ్యక్షతన స్థానిక సాయి భగవాన్ కళ్యాణ మండపంలో పార్టీ నాయకులు , కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులతో పాటు ఎంపీటీసీలు , జడ్పిటిసితో సహా అన్ని పదవులు నూటికి నూరు శాతం తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. తనను ఎంతో ఆదరించి, అభిమానించి గెలిపించుకున్న మక్కువ మండల ప్రజల రుణం తీర్చుకుంటారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. తాను పుట్టి పెరిగిన మక్కువ అంటే తమకు ఎంతో అభిమానం అని ఆమె తెలిపారు. మక్కువ అభివృద్ధికి స్థానిక సర్పంచ్ అడ్డుపడుతున్నారు. గ్రామ అభివృద్ధికి అడ్డుపడుతున్న సర్పంచ్ ని ఓట్లు వేసి గెలిపించిన మీరే నిలదీయాలని ఆమె ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన మక్కువ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వెన్నుపోటు దారులు ఎన్ని కుట్రలు పన్నినా, మీ అభిమానం ముందు వారు కుట్రలు ఏమీ చేయలేకపోయాని , కుట్ర దారులను ఉద్దేశించి ఆమె పరోక్షంగా విమర్శించారు. మూడు కోట్ల రూపాయలతో మక్కువ మెయిన్ రోడ్డు పనులు త్వరలో చేపట్టబోతున్నట్టు ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. ప్రజా సమ స్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బారు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కరించుకునేందుకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తు న్నట్లు ఆమె పేర్కొన్నారు. పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న కార్యకర్తలను నాయకులను ఎప్పటికీ మరువనని ఆమె సందర్భంగా హామీ ఇచ్చారు. పార్టీ కోసం , తన గెలుపు కోసం పాటుపడిన కార్యకర్తలను ముం దుంది నడిపిస్తానని ఆమె ఈ సంద ర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం 21 గ్రామపంచాయతీలకు సంబం ధించి గ్రామ కమిటీలను ఆమె స్వయంగా ఎంపిక చేశారు. ఈ సమీక్ష సమావేశానికి మండలంలో గల 21 గ్రామ పంచాయతీలు నుండి తెలుగుదేశం పార్టీ నాయ కులు , కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేత



**పాలకొండ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ :** 2024- 25 విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన జి. నందిని (582),యమ్. శ్రీవిద్య (575)లను అలాగే ఈ ఉత్తమ ఫలితాలను సాధించడానికి కృషి చేసిన రేగులపాడు కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉషా రత్న కుమారిని మన్యం జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ శ్యాం ప్రసాద్ తమ కార్యాలయం లో ప్రశంస జ్ఞాపికను అందజేసి ఆశీర్వదించి అభినందిం చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లా ప్రథమ స్థానం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు, చక్కటి ఫలితాలు ను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు అందరూ వారి వారి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ ప్రథమ స్థానం రావడానికి కృషి చేసిన జిల్లా అదికారులను, ఉపాధ్యాయులును, ఉపాధ్యాయురాలను అభినందించారు. రాష్ట్రంలో గల కస్తూరిబా బాలికల పాఠశాల లో గల మన్యం జిల్లా రేగులపాడు కేజీబీవీ పాఠశాలకు మూడోసారి రాష్ట్రస్థాయిలో శతశాతం, ఉత్తమ ఫలితాలు సాధించి మొదటి స్థానం సంపాదించుకోవడం గర్వించదగ్గ విషయం అని ఉన్నతాధికారులంతా విద్యార్థినులకు, ప్రిన్సిపాల్ కు మరియు సిబ్బందికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డీఈవో ఇంచార్జ్ రమా జ్యోతి, పూర్వపు జిల్లా విద్యాశాఖ అధికారి యన్. టి.నాయుడు, ఉప విద్యాశాఖ అధికారులు కృష్ణమూర్తి, రాజ్ కుమార్, డీఈవో కార్యాలయం సూపరెండింట్ రంగాచారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను
# జయప్రదం చేయాలి




గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రచారంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో సమావేశం నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తున్నదని కనీసం సంఘం పెట్టుకొని తమ సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వానికి తెలియజేసే అవకాశం కూడా లేకుండా రాజ్యాం గం కల్పించిన కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను ప్రవేశ పెడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.రోజు రోజుకు దేశంలో కార్మికులు,చిరు ఉద్యోగుల జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని గత కొన్ని సంవత్సరాలుగా జీత భత్యాలలో పెరుగుదల లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు సంస్థలను బల హీనపరిచి కార్పొరేట్లకు అప్ప గిస్తున్నారని విమర్శించారు.దేశ సంపదను కార్పొరేట్లకు అప్ప జెప్పడంలో ఉన్న శ్రద్ధ కార్మికులకు, ప్రజలకు, మేలు చేసేందుకు పాలకులు ఆలోచించడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్క ర్లకు ఉద్యోగ భద్రత లేక రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక తీవ్ర ఆవేదనకు గుర వుతున్నారన్నారు.దేశ అభివృద్ధిలో కార్మికులు, ఉద్యోగుల పాత్ర ఎన లేనిదని వారిపట్ల ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో ఆలోచించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 20న కార్మికులు, కర్షకులు,ఐక్యంగా ఈసమ్మె నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాల పట్ల పునరాలోచించు కోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల ఈప్రభుత్వాలు కూడా ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సావిత్రి ,కృష్ణవేణి, దమయంతి, అరుణకుమారి, గౌరమ్మ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి మధ్యాహ్న భోజన నిర్వాకుల సంఘం నాయ కులు రోహిణి, సిఐటియు మండల కార్యదర్శి దాసరి వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసం పై మండలస్థాయి శిక్షణ






పార్వతీపురం,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాసం మండల స్థాయి శిక్షణా కార్యక్రమంలో ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పాల్గొని పలు అంశాలపై వివరించి,సూచనలు చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడిఓ జె.రమేష్ ప్రారంభించారు. సిడిపిఓ బి.శ్రీనివాసరావు పవర్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్నబాలబాలికలకుశరీరకంగా,మానసికంగా మార్పులు చోటు చేసుకుంటాయని,సరైన నిర్దేశం చేస్తూ ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తకుండా తగు సూచనలు,సలహాలు ఇవ్వాలన్నారు.కిశోర బాలలు పోషకాహారం సరిగ్గా తీసుకోవడం,రక్తహీనత లేకుండా చూడటం,పరిశుభ్రత పై ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. ఎంపిడిఓ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బాల బాలికలపై డిజిటల్ మాధ్యమాలు ప్రభావితం చేస్తున్నాయని,ప్రమాదకర పరిస్థితులనుండి దూరం చేసి వారిని సన్మార్గంలో తీసుకు వచ్చేందుకు తల్లిదండ్రులను చైతన్య పర్చాలని తెలియజేశారు. సిడిపిఓ శ్రీనివాసరావు శిక్షణ ఉద్దేశ్య%8% పై మాట్లాడుతూ వేసవి కాలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందుకు ఆ యా విభాగాలకు చెందిన సిబ్బంది తో గ్రూపు లను ఏర్పాటు చేసి,నిర్దేశించిన ప్రణాళికతో కార్యాచరణ చేయడం జరుగుతున్నారు. కిశోర బాలికల ఆరోగ్యం,వారికి నిర్దేశించిన రక్షణ చట్టాలు,స్కీమ్స్,మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించడం,బాల్యవివాహాలు నిరోధం,టీనేజీ ప్రెగ్నెన్సీ నిరోధించడం ప్రధాన అంశాలుగా నిర్దేశిస్తూ సాధికారత,మెరుగైన జీవన ప్రమాణాలతో కూడిన భవిష్యత్తు వారికి అందజేయడంలో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కె. ప్రసాదరావు, ఎంపిఎస్ఓ లు, విఓఏ లు,అంగన్వాడీ సిబ్బంది,ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలన కొరకు నిధులు సేకరణ



బొబ్బిలి, ఏప్రిల్ 26: మేజర్ న్యూస్: బొబ్బిలి అంతర్జాతీయ రోటరీ సంస్థ ఆదేశాల మేరకు పోలియో నిర్మూలనం కొరకు కు నిధుల సేకరణ కార్యక్రమాన్ని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు, సింగ్రీ శ్రీనసన్ జి. శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో చేపట్టారు. మేదరబంద కూడలి నుండి శనివారం విరాళాల సేకరణను చేపట్టారు.ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలానంకు గడచిన 52 సంవత్సరాల నుండి అంతర్జాతీయ రోటరీ సంస్థ అలుపులేని కృషి చేస్తున్నదని నేటికి అంర్కదేశాలు పోలియో రహిత దేశాలు గా ఆవిర్భవించాయని ఒక్క రెండు దేశాల్లో మాత్రమే పోలియో వైరస్ ప్రభావితం అవుతుందని దానిని కూడా నిర్మూలించటానికి నిధులను సేకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం వారం రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, రామ కృష్ణ, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ



పాలకొండ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతిగా శనివారం రాత్రి స్టేట్ బ్యాంకు దగ్గర నుండి కోట దుర్గ ఆలయం వరకు మాజీ సైనిక ఉద్యోగులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ప్రాంతంలో దాడి చేయడం పిరికిబంద చర్యని ప్రతినిధులు అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శేఖర్ పూర్వాధ్యక్షులు దుప్పడ పాపి నాయుడు ఉన్నారు.

## పహల్గావ్ ఉగ్ర దాడిని ఖండించిన ముస్లీలు



విజయనగరం టౌన్, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: జాతి, మత విద్వేషాలను మరచి భారతీయులమంతా ఐక్యంగా కలిసి ఉందామని సూఫీ మార్గ నిర్దేశి డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు పిలుపునిచ్చారు. పహల్గావ్ ఉగ్రదాడిని ఖండిస్తూ బాబామెట్ట లోని ఖాదర్ బాబా దర్గా – నూరుల్ అంబియా మజీద్ వద్ద ఇమామ్ ఇద్రీస్ రజా ఆధ్వర్యంలో స్థానిక ముస్లీం పెద్దలు, సోదరులు ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసన తెలియచేశారు. ఉగ్రవాదం నశించాలని భారతీయులంతా ఒకటవుదాం, అందరం అన్నదమ్ముల్లా ఐక్యంగా కలిసి ఉందామని నినదించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాబా దర్గా ధర్మకర్త ఖలీల్ బాబు మాట్లాడుతూ పాక్ ముష్కరులు చేసిన మారణ హోమం ప్రతి భారతీయున్ని తీవ్రంగా కలచి వేసిందన్నారు. సాటి మనిషికి సాయం చేస్తూ మానవత్వాన్ని బ్రతికించాలే తప్ప, ఏ మతం సాటి మనిషిని చంపమని చెప్పలేదని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఆదరణ కలుగ చేయాలని మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముజాఫర్ బాబా, మైనార్టీ నాయకుడు సిద్దిక్, ఎండీ అహమ్మద్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దాడిని నిరశిస్తూ జర్నలిస్టులు కొవ్వొత్తుల ర్యాలీ,మౌన దీక్ష



పార్వతీపురం,ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరశిస్తూ శనివారం పార్వతీపురం జర్నలిస్ట్ సంఘాలు స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్ టి సి కాంప్లెక్స్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం గేట్ వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పార్వతీపురం జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కిషోర్ మాట్లాడుతూ ఈ దాడిలో 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత దారుణమన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి గుణపాఠం చెప్పాలన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘటనలో ప్రాణాల కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగడ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు కిషోర్, గంగి శ్రీను, రాజశేఖర్, ఎస్. ఎన్. నాయుడు, శ్రీనివాసరావు, దాలి నాయుడు, సాక్షి నవీన్, నవీన్,శేఖర్, శివ, ఆర్,ఎస్ ప్రశాంత్,గేదెల వంశీ,చింతాడ వేణు, గోపాల్, రామారావు,రాము, పట్నాయక్, జి పి నాయుడు,దివాని, ప్రభాకర్, శేఖర్,బోనుగౌరి, వెంకటరమణ పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



బలిజిపేట పేట మండలం బర్లి గ్రామంలో ఎంఎఐ మూడద్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రైతులకు అవగాహన సదస్సు లో ప్రకృతి వ్యవసాయంలో పీఎండీఎస్ ( ప్రి మాన్సూన్ డ్రై షోయింగ్ అంటే ప్రధాన పంటకు ముందు సుమారు 30 రకాలు ఎకరాకు కనీసం 12 కేజీలు చొప్పున విత్తనాలు జల్లుకొని 40 రోజుల తర్వాత భూమిలో కలియదున్నడం )సాగు వలన రైతుకి,భూమికి, పర్యావరణానికి మరియు ప్రధాన పంట వినియోగదారునికి కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రకాల విత్తనాలను వేయడం వలన ఎకరాకు సుమారు ఎనిమిది మెట్రిక్ టన్నుల పచ్చిరొట్ట ఎరువు లభించడం,జీవ వైవిధ్యముతో పాటు భూమిలో సేంద్రియ కర్బన శాతము పెరుగుతుందని, వివిధ రకాల వేర్లు వివిధ లోతుల్లో భూములోనికి చొచ్చుకు పోవడం వలన భూమి గుల్లబారి నీటిని పట్టి ఉంచే గుణం పెరగడం వలన తేమ శాతం పెరుగుతుందని తద్వారా తర్వాత వేసిన పంటలు నీటి ఎద్దడి నుండి తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని, ప్రధాన పంటకు అన్ని రకాల సూక్ష్మ మరియు స్థూల పోషకాలు లభించడంతో పంటకు ప్రకృతి వైపరీత్యాలను, తెగుళ్లు మరియు పురుగులను తట్టుకునే శక్తి వస్తుందని వివరించారు. భూమిని పచ్చదనంతో కప్పి ఉంచడం వలన భూతాపము తగ్గి, భూమి కోతకు గురి కాకుండా ఉంటుందని పర్యావరణానికి మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, లక్ష్మి తిరుపతి రావు తోపాటు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సేవలో కూటమి సర్కార్

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు హర్షం



భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి సర్కార్ ఇచ్చిన ఎన్నికల హామీ లను అమలు చేయడంలో నిమ గ్నమై ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మత్స్యకారుల నాయకుడు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. సము ద్రంపై వేట చేసే గంగపుత్రులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే మత్స్యకారుల బృతిని 10,000 రూపాయల నుండి 20,000 రూపా యలకు పెంచుతామని ఇచ్చిన హామీని సాక్షాత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీ దుగా అమలు చేయడం చాలా గర్వంగా ఉందని అన్నారు. మత్స్య కారుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృతని శ్చయంతో ఉందని చెప్పుటకు ఇంతకంటే రుజువు ఏముందని అన్నారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా తీరంలో ఉండే 12 జిల్లాల్లో 1,29,178 మంది మత్స్య కారులకు 20,000 రూపాయలు చొప్పున శనివారం ముఖ్యమంత్రి విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ పథకం కోసం 258 కోట్లు వెంటనే విడుదల చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. మా మత్స్యకారులపై ఇంతటి శ్రద్ధపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి మా అందరి తరపున కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామని అన్నారు. 2014-19 సంవ త్సరంలో అధికారంలో ఉన్న చంద్ర బాబు సర్కార్ మత్స్యకారుల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టిందని అన్నారు. 50 శాతం సబ్సిడీతో వల లు, బోట్లు, ఇంజన్లు ఇచ్చి ఆదు కుందని అన్నారు, ఐస్ బాక్షులు. 50 ఏళ్లకే ఎన్టీఆర్ భరోసా ద్వారా మత్స్యకారులకు ఫించన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని గంటా నూకరాజు అన్నారు. మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేకంగా 6 జిల్లాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారని అన్నారు. కూట మి సర్కార్ ఆక్వారంగం అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వస్తుందని అన్నారు. స్వరా ్ణంధ్ర-2047 విజన్ లక్ష్యాన్ని చేరుకొనేందుకు ఆక్వారంగాన్ని గ్రోత్ ఇంజన్ గా ఎంచుకుందని అన్నారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలకు 4,000 రూపాయలు చొప్పున ఫించన్ ఇస్తుందని అన్నారు. 28-60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మత్స్యకారులు సముద్రంలో వేట చేస్తూ మరణిస్తే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తుందని అన్నారు. వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్ పై 9 రూపాయలు సబ్సిడీ ఇస్తుందని అన్నారు. మరబోట్లకు నెలకు 3000 లీటర్లు, ఔట్ బోట్ మోటార్ బోట్లకు నెలకు 300 లీటర్లు సబ్సిడీ ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 9 ఫిషింగ్ హార్బర్లు, 7 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం కోసం 2,200 కోట్ల రూపాయలు కేటాయింపులు జరిగా యని అన్నారు. ఆక్వా రంగానికి విద్యుత్ వినియోగదారులకు యూనిట్ కు 1-50 పైసలకు మాత్రమే అందిస్తుందని అన్నారు. కూటమి సర్కార్ మత్స్యకారుల అభివృద్ధి కోసం ఎంతలా పనిచేస్తుందో మత్స్యకారులు గుర్తించాలని గంటా నూకరాజు అన్నారు.

## గంటసేపు దడదడ కొట్టిన వాన...



డుంబ్రిగుడ, ఏప్రిల్ 26,మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలోని ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం మధ్యాహ్నం గంటసేపు దడదడ ఏకధాటిగా వాన కొట్టింది. భానుడి ప్రతాపానికి వేడివేడి సెగలతో ఉక్కిరిబిక్కిరి అయిన మండల కేంద్ర వాసులు మధ్యాహ్నం మెరుపులు ఉరుములతో కూడిన భారీ వర్షానికి కాస్త ఉపశమానం పొందారు. ఉదయం 9 గంటల నుంచి మండే ఎండలతో మండల కేంద్ర వాసులు భయభ్రాంతులకు గురయ్యారు. మధ్యాహ్నం ఉరుములు మెరుపులు,పిడుగుల ధ్వనులతో కురిసిన వర్షానికి ఉపశమనం పొందినప్పటికీ పిడుగుల ధ్వనులకుభయభ్రాంతులకు మండల కేంద్రవాసులు గురవ్వక తప్పలేదు.

## అవంతి కళాశాలలో ప్రపంచ

## మేధో సంపత్తి దినోత్సవం

భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం సందర్భంగా తగరపువలస, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్( ఐ ఐ సి)మరియు అంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ (ఇ డి సి) ఆధ్వర్యంలో మేధో సంపత్తి శీర్షిక నువ్వు అసలైనవాడివి ప్రత్యేకంగా ఉండు ఇదే జ్ఞానానికి ఒక మార్గం అనే నినాదముతో సెమినార్ ఆన్ వరల్డ్ ఆఫ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ అవేర్నెస్ ఫ్రం ఐడియా టు మార్కెట్ అనే అంశము పైన కార్యక్రమాన్ని నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమములో డాక్టర్ షైక్ సమ్ముద్దీన్, అసోసియేట్ ప్రొఫెసర్ ఓడి అండ్ హెచ్ఆర్ గీతమ్ యూనివర్సిటీ, విశాఖపట్నం ఇందులో భాగంగా పేటెంట్స్, కాపీరైట్స్, ట్రేడ్ సీక్రెట్స్, జియోగ్రాఫికల్ ఇండికేసన్, ఇండస్ట్రీయల్ డిజైన్స్ అనే అంశాలపైన విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డాక్టర్ ఎ. చంద్రశేఖర్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ యు. రాము, డాక్టర్ రాజేశ్వరి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.



డుంబ్రిగుడ, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:-

కొర్రాయి పంచాయతీ జకరవలస గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక పంచాయతీ సర్పంచ్ పి.కొములు వైసీపీ లలిత శనివారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమ్ములు మాట్లాడుతూ పంచాయతీ నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు తోపాటు వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కె లక్ష్మణరావు పంచాయతీ గిరిజనలు పాల్గొన్నారు.

## నారాయణరాజుపేట ఇనాం భూములు

## పట్టాలు గూర్చి ఎమ్మెల్యే గంటాకు వినతిపత్రం



భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: భీమునిపట్నం మండలం, నారాయణరాజు పేట గ్రామం తాలుక ఇనాం భూములుకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయుట గూర్చి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును అయన స్వగృహం లో శనివారం రైతులు కలసి వినతిపత్రం సమర్పించారు. గతంలో భీమిలి తహశీల్దార్ వారికి రైతులు అనుభవంలో ఉన్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని పెట్టుకున్న దరఖాస్తులపై ప్రస్తుతం భీమిలి తహసిల్దార్ రైతులకు నోటీసులు జారీచేసి ఉన్నారు ఈ నోటీసులు ద్వారా రైతులకు ఎటువంటిపాసుపుస్తకాలు మంజూరు చేయలేమని చెప్పగా రైతులందరూ కలిసి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి రైతులు గతంలో కొనుగోలు చేసిన రిజిస్ట్రీ క్రయ దస్తావేజులు రెవెన్యూ అధికారులు జారీ చేసిన అడంగల్ పసలీలు ఎమ్మెల్యేకి చూపించి తమ దగ్గర ఉన్న పత్రాలు ద్వారా తమ గోడు వినిపించుకున్నారు రైతులు విన్నపంపై ఎమ్మెల్యే త్వరలో కలెక్టర్,ఆర్డిఓ మరియు తహసీల్దార్లతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు కు న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చారు ఎన్నో ఏళ్లుగా భూములను వ్యవసాయం చేసుకుంటూ అనుభవిస్తున్న రైతులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు స్థానిక వీఆర్వో రికార్డులను తారుమారు చేస్తూ రైతులను చులకనగా మాట్లాడుతూ బెదిరిస్తున్నారు అని నారాయణరాజుపేట వీఆర్వో ప్రసాద్ ను తక్షణమే బదిలీ చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ మరియు భీమిలి జెడ్పిటిసి గాడు వెంకటప్పుడు, సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, భీమిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు తాతినాయుడు, నీలాపు సూర్యనారాయణ కనకల వెంకటరమణ, అల్లు చిన్నయ్య, సంకురుభక్త ప్రకాష్, కరుభక్త వెంకటరమణ మరియు రైతులు పాల్గొన్నారు.

## మేళతాళాలతో నూకాంబిక

## అమ్మవారి నెల పండుగ ఊరేగింపు



అనకాపల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లిలోని గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య, రాష్ట్ర జాతర మహొత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారి నెల పండుగ జాతర సందర్భంగా పట్టణములో అన్ని గ్రామీణ పట్టణ ప్రాంతాల, విశాఖపట్నం నుండి హరిలక్ష్మి కోలాట బృందం సభ్యులు, 1500 మంది మహిళలు ఘటాలతో, నేల వేషాలు, నెమలి ఏకలతో కోలాటాలతో ఊరేగింపు గవరపాలెం పరమేశ్వరి సెంటర్ లో ప్రత్యేక రథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహానికి మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించారు. పట్టణములో పురవీధులలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారి ఆలయానికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు ), ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, కూటమి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు



అరకులోయ,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:కేంద్ర నిఘా వ్యవస్థ హెచ్చరికలతో అనుమా నస్పద ప్రాంతాల్లో పోలీసులు శనివారం సోదాలు చేపట్టారు. పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు ఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ పి.ఎస్.రాజు,స్పెషల్ పార్టీ పోలీసులు అరకులోయ పరిసరాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన తక్షణ ఆదేశాలను పరిగణలోకి తీసుకొని కేంద్ర నిఘా వ్యవస్థ అరకు రైల్వే స్టేషన్ నుంచి మైళ్ళ కొలది రైలు పట్టాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో స్థానిక సీఐ ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు తనిఖీలు చేపట్టాయి. అదేవిధంగా స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం,కాఫీ హౌస్, పద్మాపురం ఉద్యానవన కేంద్రంతోపాటు పలు అనుమానస్పద ప్రాంతాల్లో సోదాలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేశారు. అంతేకాకుండా మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలస గ్రామస్తులతో సమావేశమై ప్రస్తుత పరిస్థితిని వివరించి,అవగాహన పరిచి అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమస్యలు ఎదురైనప్పుడు 139 నెంబర్కు ఫోన్ చేసి పోలీసుల సహకారం తీసుకోవచ్చని అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ ఆటో డ్రైవర్ మృతి



రావికమతం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్: ఆటో ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ మృతి చెందారని కొత్తకోట ఎస్సై ఎం.శ్రీనివాస్ తెలిపారు. టి అర్జాపురం పంచాయతీ చిలకవాని పాలెం గ్రామానికి చెందిన యాదగిరి కనకరాజు శు క్రవారం రాత్రి తన ఆటోలో ఇంటి నుంచి అత్తవారిల్లు అయిన దొండపూడి గ్రామానికి వెళు తుండగా అర్జాపురం శాస్త్రి గారి తోట వద్ద కుక్కను తప్పించబోయి ఆటో బోల్తా పడిందిని తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన కనకరాజును హటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి బంధువులు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని ఎస్సై చెప్పారు. కనకరాజు తండ్రి రాజబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కనకరాజు మృతి తో భార్య, పిల్లలు తేజస్సు(3),దీక్షిత 6 నెలలు పెద్ద దిక్కును కోల్పోయారు.. అందరితో కలుపుగోరుతనం తో ఉండే నూకరాజు మృతి తో చిలకవాని పాలెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## నక్కపల్లి వారపు సంతను సందర్శించిన హెూం మంత్రి అనిత,కలెక్టర్ విజయ క్రిష్ణన్



నక్కపల్లి : నక్కపల్లిలో ఇటీవల చోటు చేసుకున్న అగ్నిప్రమాదం నేపథ్యంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వారపు సంతను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతు బజార్ తరహాలో షెడ్ల నిర్మాణం చేపట్టాలని, పక్కా సదుపాయాలు కల్పించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని హెూం మంత్రి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## ఉగ్రవాదులను శిక్షించాలంటూ జర్నలిస్టులు నిరసన




టెక్కలి మేజర్ న్యూస్:26

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పెహల్గామ్ లో 28 మంది పర్యాటకుల పై ఉగ్రవాదుల అనాగరిక దాడిని టెక్కలి జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండీ నర్సింగరావు తెలిపారు. ముష్కరులు తోటలకు ప్రాణాలు వదిలిన పర్యాటకులకు సంఘీభావంగా వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ మండలంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఈ సందర్భంగా ఉగ్రవాదం అనేది కులానికి, మతానికి చెందింది కాదని, ఉగ్రవాదులు ఎవరైనా సరే క్షమించరాదని కేంద్ర ప్రభు త్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఏమీ తెలి యని అమాయక ప్రజలు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నిరసనలో ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ సభ్యులు, ముస్లింలు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మెగా జాబ్ మేళా

శ్రీకాకుళం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు శంకర్ అధ్యక్షతన స్థానిక శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో సుమారు 20ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా కి %ూజ, డిప్లొమా, .ఫార్మసీ చదువుకొని వయస్సు 18 నిండి 30 స%వత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ మరియు యువకులకు అర్హులు అని తెలిపారు.

# గంజాయి నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీసులు కృషి.

**గంజాయి కేసుల్లో ముద్దాయిల ఆస్తులు కూడా అటాచ్ చేస్తాం.**

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.**

**వాహన చెకింగుల్లో 122 కిలోల గంజాయి స్వాధీనం.**

**ఐదుగురు పాత ముద్దాయిలు అరెస్టు.**

**రూరల్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ.**




అనకాపల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: గంజాయి నిర్మూలనే లక్ష్యంగా జిల్లాలోని పోలీసులు పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని, ఇకపై గంజాయి కేసుల్లో ముద్దాయిల ఆస్తులు కూడా అటాచ్ చేస్తామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. అనకాపల్లి పట్టణంలోని పోలీసు గెస్ట్ హౌసులో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి మండలం సంపతిపురం గ్రామం వద్ద ముందుగా వచ్చిన సమాచారం మేరకు అనకాపల్లి రూరల్ పోలీసులు వాహనతనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీల్లో ఓఆర్ 10 హెచ్ 8127 నంబర్ ప్లేట్ గల ఒడిశా రాష్ట్రం రిజిస్ట్రేషన్ తో బైక్ వస్తూ వెనుతిరుగుతున్న సమయంలో గుర్తించి బైక్ పైగల ఇద్దరు ఒడిశా రాష్ట్ర వ్యక్తులను పోలీసులు విచారణ చేయగా వీరి వెనుక అనుసరిస్తూ ఓడీ 10 ఎం 1674 నంబర్ గల నలుపు రంగు ఆటో వస్తుందని, పోలీసులకు అనుమానం రాకుండా గంజాయిని బయటకు కనబడనీయకుండా ఆటో టాప్ లోపల దాచి పాసింజర్ ఆటో మాదిరిగా ఇద్దరు మగ, ఒక మహిళను పాసింజర్లుగా కూర్చోబెట్టి వస్తుండగా ఆటోను క్షుణ్ణంగా పోలీసులు తనిఖీ చేయగా అందులో మూడు బ్యాగుల కలవు. ప్రతి బ్యాగులో 20 ప్యాకెట్ చొప్పున మొత్తం 61 ప్యాకెట్స్ ఒక్కొక్క ప్యాకెట్ రెండు కేజీలు చొప్పున మొత్తం 122 కేజీల గంజాయ్ లభ్యమైందన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు ఐదున్నర లక్షలు ఉంటుందని తెలిపారు. తదుపరి సదరు ఆటో, బైక్, ఐదు మొబైల్ ఫోన్లు, నగదు వెయ్యి రూపాయలు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ముద్దాయిల ప్రశాంత్ బారిక్, సుఖాంత్ గౌడ్, సుబర్ణ హరిజన్, బసు కిలో, బతన్ హరిజన్ లను అరెస్టు చేశామని, గతంలో గంజాయి కేసులో జైలు శిక్ష అనుభవించి ఇటీవల విడుదలైన పాత ముద్దాయి ప్రశాంత్ బారిక్ ప్రధాన నిందుతుడని, ఏజెన్సీ ప్రాంతం నుంచి విశాఖ రైల్వే స్టేషన్ కు గంజాయి తరలిస్తున్న సమయంలో పట్టుబడటం జరిగిందని, మరో ఇద్దరు కోసం గాలింపు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన అనకాపల్లి రూరల్ పోలీసులు సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ రవికుమార్, ఏఎస్ఐ భాస్కరరావు, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రశంసపత్రాలు, నగదు రివార్డ్ లతో అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎం శ్రావణి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ లోక్ ఆదాలత్

## జూలై 5వ తేదీకి వాయిదా....



కొటబొమ్మాళి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: స్థానిక జూనియర్ సివిల్ కోర్టు అవరణలో మే నెల 10వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ ఆదాలత్ జూల్కె 5వ తేదీకి వాయిదా పడిరదని మండల న్యాయసేవాసంఘం అద్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్. ప్రసన్నలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీసులు, న్యాయవాదులు, కక్షిదారులు జూన్ 5వ తేదీన జరగనున్న లోక్ ఆదాలత్‌కు సిద్దంగా ఉండాలని, సమయం ఎక్కువ ఉన్నందున్న ఎక్కువ సంఖ్యలో రాజీపడదగ్గ కేసులను గుర్తించి లోక్ఆదాలత్‌కు తీసుకురావాలని అమె సూచించారు.

## అమాయకులపై ఉగ్రదాడి అమానుషం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: జూమ్ముకాశ్మీర్ రాష్ట్రంలోని ఫహల్గామ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన భయానక ఉగ్రదాడి దారుణమని మండలం పాకివలస గ్రామస్థులు అన్నారు. శనివారం గ్రామస్థులంతా అనంతరం పహల్గామ్ ఉగ్రదాడిలో మరిణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా గ్రామంలో హింధువులు, ముస్లిములు అన్నదమ్ములుగా ఉన్నామని, ఉగ్రవాదుల అమాయకుల ప్రాణాలు తీయడం అనేది పిరికి చర్యయని ఇటువంటి దుష్టచర్యలను ప్రజలు ఐక్యతతో గట్టిగ సమాధానం చెబుతారని , ఇటువంటి ఘటనలు చాలా బాధాకరమని అన్నారు.

### జమ్మూ కాశ్మీర్ ఫహల్గాంలో హిందువులపై

## తీవ్రవాదుల జరిపిన కాల్పులు దృష్ట్యా..

కశింకోట ఏప్రిల్ 26 మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అనకాపల్లి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు కశింకోట మండలం, తాళ్లపాలెం జంక్షన్,అచ్చర్ల జంక్షన్ వద్ద కశింకోట పోలీస్ స్టేషన్ సిఐ , ఎస్సై లక్ష్మణ్ రావు మరియు వారి సి బ్బంది సహాయంతో ముమ్మరముగా వాహనాలు తనిఖీ చేయడం జరిగినది. వాహన తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తులు గురించి, అనుమానస్పద వాహనాల గురించి, ఏమైనా రవాణా చేయడం గురించి తనిఖీ చేయడం జరిగింది.

### మెలియాపుట్టిలో

## ఐటిడిఎ ఏర్పాటు చేయాలి



మెలియాపుట్టి. ఏప్రిల్ 26. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండల కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని రాష్ట్ర తూర్పు కాపు మాజీ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ అన్నారు. శనివారం మెలియాపుట్టి కమలా కళ్యాణ మండపంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకాకుళం జిల్లాలో గిరిజన గ్రామాలలో పర్యటించి గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.మెలియాపుట్టి మండలంలో అత్యధిక గిరిజన ప్రజలు ఉన్నారని, ఇక్కడ ఐటిడిఎ ఏర్పాటు చేయడం వల్ల గిరిజన గ్రామాల యువత ఉద్యోగాలు పొందడమే కాకుండా వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. మెలియాపుట్టిలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తే జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఐటీడీఏ ద్వారా గిరిజన గూడలలో మౌలిక వసతులు తోపాటు విద్యా ,వైద్య,తదితర సౌకర్యాలు లభిస్తాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో శ్రీకాకుళం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ప్రస్తావించడం ఆనందదాయకమని , మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజనుల చిరకాల వాంఛ నెరవేర్చాలన్నారు.అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని వాగ్దానాలు చేసిన కూటమి నేతలంతా ఏమయ్యారనీ ఎదేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు, నెలకురూ.1500, ప్రతీ విద్యార్థికి రూ.15000, రైతులకు రూ. 20000, యువతకు నిరుద్యోగులకు భృతి ఇలా ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేర్చుతారనీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఆర్థికంగా అండగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లు వేశారని, ఇప్పటివరకు సూపర్ సిక్స్ అమలు కాలేదని వాపోయారు. ప్రజలనమ్మకాన్ని వమ్ముచేయకుండా సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాల కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పాడి అప్పారావు, లింగాల సంజీవరావు, సర్పంచులు గణపతి ప్రధాన్, చంద్రరావు. జె.కన్నబాబు. గండేటి చిన్నారావు, సల్తాన సత్యం, నక్కల కిరణ్,పరపటి యోగీశ్వరరావు, యు. ఋషి, మాడుగుల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# 60ఏళ్లు దాటిన వర్కింగ్ జర్నలిస్టులు పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

## -ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు

(విశాఖపట్నం-ఈరోజు, ఏప్రిల్ 26) విశాఖజిల్లాలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ నుంచి 60ఏళ్లు దాటిన వర్కింగ్ జర్నలిస్టులకు అందించే పెన్షన్ పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని ఉపకార్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ఎస్ ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ నుంచి 60ఏళ్లు దాటిన వర్కింగ్ జర్నలిస్టులకు తమవంతుగా చేయూత అందించేందుకు నెలకి రూ.4వేలు పెన్షన్ అందించాలని నిర్ణయించినట్టు చెప్పారు. దానికోసం అర్హులైన జర్నలిస్టులు యొక్క వివరాలను విశాఖలోని ఆరిలోవ, టిఐసీ పాయింట్ దగ్గర్లోని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. జర్నలిస్టులు ఖచ్చితంగా మీడియాలో పనిచేస్తూ ఉండాలని, ప్రభుత్వం అందించే సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డు పొందాలని, జర్నలిస్టుగా ఏ సంస్థలో పనిచేస్తు



న్నారో సదరు సంస్థయొక్క గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, కుటుంబ సభ్యులకు చెందిన ఆధార్ కార్డులు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో ట్రస్టు కార్యాలయంలో సంబంధిత దరఖాస్తును నింపి రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు వచ్చిన తరువాత కమిటీ వాటిని పరిశీలించి పథకానికి ఎంపిక చేస్తుందని తెలియజేశారు. మీడియాలో విశేషంగా సేవలు అందించి, 60 ఏళ్లు దాటిన వారికి చేయూత అందించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు.

సమాజంలో జర్నలిస్టులు, మీడియా పాత్ర చాలా విలువైనదన్నారు. నాల్గవ మూలస్థంబంగా వున్న జర్నలిస్టులకు ఏం చేసినా.. ఎంత చేసినా అది తక్కువే అవుతుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులను ప్రోత్సహించడానికి పలు సంస్థలు, కంపెనీలు, ప్రజాప్రతినిధులు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకి రావాలని ఆయన కోరారు. అవకాశాన్ని బట్టి సిఎస్ఆర్ నిధుల ద్వారా జర్నలిస్టుల మేలుకోసం సేవ లందించడానికి ముందుకి రావాలన్నారు. ఎక్కడైతే జర్నలిస్టు పూర్తిస్థాయిలో పనిచేస్తాడో అక్కడ ప్రజలకు సమాజంలో ఏం జరుగుతుందో తెలియజేసే సమాచారం అందుతుందన్నారు. అన్ని విషయాలను, ప్రత్యేకంగా వార్తలు ఏరికోరి ప్రజలకు నిరంతరం అందించే జర్నలిస్టులను చేయూత అందించాల్సిన బాధ్యత మనసున్న మంచివారిపై ఉందనే విషయాన్ని గుర్తించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాల పర్యవేక్షణ, దరఖాస్తుల పరిశీలనకు ప్రధాన సలహాదారుగా వెల్లం వీరాభిమన్యుడు(ఎవర్ గ్రీన్ స్టార్స్), కమిటి అధ్యక్షుడిగా పి.బాలభాను( ఈరోజు బాలు), కార్యదర్శిగా అర్జున కుమార్(కెటివి)లు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ట్రస్టు ప్రతినిధులుగా సుధీర్, నాగు, అరుణలు ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటారని డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు కోసం ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పథకాలను విశాఖ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు సంపూర్ణ సంక్షేమమే లక్ష్యంగా ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు వివరించారు.

# సోమవారం జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం రద్దు.

## - విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.



విశాఖపట్నం, ఏప్రిల్ 26: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ పదవికి 2025 సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లో ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో పోలీసు వారు చేపట్టబోయే రక్షణ చర్యల కారణంగా , సోమవారం నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి ప్రధాన కార్యాలయం లో మాత్రమే రద్దు చేయడమైనదని, విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో , జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాలలో సోమవారం అనగా ఏప్రిల్ 28వ తేదిన ఉ.గం.11.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధాతధంగా నిర్వహించడం జరుగునని విశాఖ జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు.కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జీవీఎంసీ జోనల్ కార్యాలయాలలో, అలాగే కలెక్టర్ కార్యాలయంలో జరుగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు ఏప్రిల్ 28 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు అర్జీలు,వినతులు ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ తెలియచేశారు.

# ఎమ్మెల్యే శంకర్ వినతిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

శ్రీకాకుళం/ఎచ్చెర్ల, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగంట్ల పాలెం లో మత్స్యకారుల భరోసా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మత్స్య కారుల స్థితిగతులు, వారి జీవన విధానం, ప్రభుత్వ సహాయం అందరికీ అదే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ



సమావేశం అనంతరం శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ స్వయంగా ముఖ్యమంత్రిని కలుసుకొని నియోజకవర్గ సమస్యలను వివరించారు. శ్రీకాకుళం రూరల్ మండలం పెద గనగళ్ల పేట వద్ద కోతకు గురవుతున్న ప్రాంతాన్ని రక్షణ గోడ నిర్మించాలని ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే ప్రక్కనే ఉన్న జిల్లాకలెక్టర్ గారికి , సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోమని సూచనలు జారీ చేశారు

# గూడుపమ్మ ఆలయ గర్భగుడికి డోర్స్ వితరణ



నక్కపల్లి :మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి క్షేత్రంలోఆలయ గర్భగుడికి యలమంచిలికి చెందిన త్రిపరాల రాము టేకు చెక్కలతో తయారు చేసిన డోర్స్ అందజేశారు. శనివారం మధ్యాహ్నం ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు సమక్షంలో ఆలయ గర్భగుడికి ఈ డోర్లను ఏర్పాటు చేశారు. సుమారు రూ.30వేలు విలువైన డోర్స్ అందచేసిన రామును ఆలయ ధర్మకర్త శ్రీహరిరాజు, పలువురు పెద్దలు అభినందించారు. ఈ ఆలయ గర్భగుడికి డోర్లు ఏర్పాటు చేసే అవకాశం రావడం తనకు చాలా సంతోషంగా వుందని రాము అభిప్రాయపడ్డారు.

# హడ్డివాడ గ్రామాన్ని సందర్శించిన కేంద్రబృందం..



మెలియాపుట్టి. ఏప్రిల్ 26. మేజర్ న్యూస్....మెలియాపుట్టి మండలం హడ్డివాడ గ్రామాన్ని కేంద్ర బృందం శనివారం సందర్శించారు.ఉపాధి నిధులు తో చేసిన అభివృద్ధి పనులు ఉపయోగకరంగా ఉన్నాయా. నాణ్యత లోపాలు ఏమైనా ఉన్నాయా తెలుసుకొవటానికి డిల్లీ నుంచి ప్రత్యేకంగా కేంద్ర బృందం సభ్యులు కిరణ్ పాడి,భరత్ సింగ్ పరిశీలించారు. ఎంసిసి కొత్తూరు అడ్డివాడ రహదార్లును పరిశీలించారు. అడ్డివాడ గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఉపాధి నిధులుతో కొండపైన గ్రామానికి రహదారి వేయటం వల్ల డోలి బాధలు తప్పాయని తెలిపారు. గతంలో గిరిజనులు పండించిన పంటలుకు కొండ పై ఒక రేటు పల్లపు ప్రాంతంలో ఒక రేటు ఉండేదని దీన్ని వల్ల పంటలు పండించిన గిట్టుబాటు లేక నష్టాపోవటం జరిగేదని తెలిపారు. గిరిజనులు ఆర్థికంగా మందుకు రావటానికి ఏమి అవరమో తెలిపితే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించటం జరుగుతుండన్నారు. ఉచితముగా గిరిజనులకు ఆదాయం వచ్చే మొక్కలు ఇప్పించాలన్నారు .త్రాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులకు గిరిజనులు విజ్ఞప్తి చేశారు.ఉపాది నిధులతో బావులు తీయించి త్రాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు.. వారితో పాటు పలువురు అధికారులు ఉన్నారు.

# కె.కె రాజు కి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ శ్రేణులు

అక్కయ్యపాలెం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన శ్రీ కె.కె రాజు గారిని సీతమ్మధారలో గల క్యాంప్ కార్యాలయంలో 54 వార్డు నుండి పలువురు వైసీపీ నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడితి చిరంజీవి , ఎర్రబెల్లి ప్రసాద్, అచ్యుతరావు, రమణమ్మ, రమేష్, పారన్న, శ్రీనివాస రెడ్డి, శ్రీను, రాంబాబు,



శంకర్, సుగుణ, చిన్ని, దంతూ, సన్యాసిరావు మరియు వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రం పరిశీలన


మెలియాపుట్టి. ఏప్రిల్ 26. మేజర్ న్యూస్.....



చెత్త సంపద కేంద్ర నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని టెక్కలి డిఎల్పిఓ గోపి బాల అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో తడి, పొడి చెత్త సేకరణలో జాగ్రత్తలు పాటించాలన్నారు. తడి ,పొడి చెత్తను కులబెట్టి వర్మి కంపోస్టు తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు చేశారు. ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ బోసి రామారావు, పంచాయతీ కార్యదర్శి అప్పారావు తదితరులు ఉన్నారు..


# బిజెపి పార్టీ లో చేరిన బొడ్డేటి కాశీ విశ్వనాధం

అక్కయ్యపాలెం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:విశ్వనాధ్ కన్వెన్షన్ అధినేత, సీనియర్ రాజకీయవేత్త బొడ్డేటి కాశీ విశ్వనాథం బిజెపి పార్టీ లో చేరారు. మురళి నగర్ హైవే లో ఉన్న బొచ్చా కన్వెన్షన్ లో రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ బొడ్డేటి కాశీ విశ్వనాథం కు బిజెపి పార్టీ కండువా వేసి బీజేపీపార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బొడ్డేటి కాశీ విశ్వనాథం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితుడనై బీజేపీ పార్టీ లో చేరుతున్నానని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి, బీజేపీ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు.



## పాలీసెట్ మాక్

# టెస్ట్ మొదటి ర్యాంకు



నర్సీపట్నం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్: పి ఆర్ టి యు నర్సీపట్నం డివిజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ కోచింగ్ విద్యార్థి కామిరెడ్డి ఆనంద భాస్కర్ కు అవంతి విద్యాసంస్థలు డివిజన్ స్థాయిలో నిర్వహించిన పాలీసెట్ 2025 మాక్ టెస్ట్ నందు కామిరెడ్డి ఆనంద భాస్కర్ డివిజన్ స్థాయిలో మొదటి ర్యాంకు పొందియున్నాడు అందువలన పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శ్రీ డి గోపీనాథ్ అవంతి విద్యాసంస్థల ప్రతినిధి శ్రీ ఫణి వరప్రసాద్ గారు మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి 2000 రూపాయల నగదు బహుమతి మరియు జ్ఞాపకను బహుకరించియున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ రాజగోపాల్ గారు నాగేశ్వరరావు గారు మరియు సాయిరాం పాల్గొన్నారు

# సామయ్య వలస గ్రామంలో వరుస దొంగతనాలు



పద్మనాభం,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ మధుర సామయ్య వలస గ్రామంలో గత కొన్ని నెలలుగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. బాధితులు కొంత మంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దొంగతనాలన్నీ ఎక్కువగా పట్టపగలే జరుగుతున్న దొంగతనాలు. ఇటీవల కాలంలో ఈనెల 18వ తారీకు శుక్రవార సామయ్య వలస గ్రామంలో రామాలయం దగ్గర రొంగలి సాదు ఇంటిలో కూడా పట్టపగలే దొంగలు పడ్డారు. రొంగలి సాదు కుటుంబ సభ్యులు ప్రతిరోజు ఉదయమే పొలం పనులకు తమ సొంత పొలంలో పువ్వులు ఏరటానికి వెళ్ళిపోతూ ఉంటారు ఇదే అదునుగా గమనించి దొంగలు ఆ ఇంట్లో దొంగతనం చేశారు. సుమారు తొమ్మిది లక్షలు విలువ చేసే బంగారం తాడు,నక్లెస్, ఉంగరాలు,పాపిడి బిల్ల, నగదు 1,20,000 అపహరించుకుపోయారు. అదేరోజు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా పోలీసు వారు సంబంధిత ప్రాంతానికి వెళ్లి విచారణ జరిపి వచ్చేసారు. బాధితుడుకు న్యాయం జరగకపోవడంతో సిపి కి ఫిర్యాదు చేయగా సిపి ఆదేశాల మేరకు మరల పోలీసు వారు దర్యాప్తు చేయడం మొదలు పెట్టినారు.అయినా ఇప్పటివరకు దొంగ ఆచూకీ దొరకలేదు. స్థానికంగా ఉండే కొంతమంది అనుమానితులను పోలీసు వారు విచారించగా అనుమానిత కుటుంబాలు వారు రొంగలి సాదు ఇంటి పైకి వెళ్లి మాపై దొంగతనం మోపి నిందలు వేస్తావా అని వారితో వాగ్వాదానికి దిగడం జరిగిందని బాధితుడు వాపోయాడు. పోలీసు వారు రోజు వెళ్లి విచారణ జరుగుతున్నప్పటికీ ఫలితం శూన్యం అవడంతో బాధిత కుటుంబ సభ్యులు బంగారం దొరుకుతుందో లేదో అని విచారం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా అదే గ్రామంలో చిన్న దుకాణం నడుపుకుంటున్న ఓ షావుకారి ఇంట్లో కూడా భారీగా కూడా దొంగతనం జరిగినట్లు తెలియజేశారు. ఇప్పటిక గ్రామంలో 7,8 దొంగతనాలు ఈ మధ్యకాలంలో జరిగాయని కానీ ఇప్పటివరకు దొంగని పట్టుకోవడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వారు మాత్రం రోజు వస్తు విచారణ జరుపుతూనే ఉన్నారు. ఇప్పటివరకు దొంగతనాలు జరిగిన ప్రతి కుటుంబంలో వారు కూడా ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం వారే. స్థానిక గ్రామస్తులు మాట్లాడుతూ ఇంట్లో నగదు,బంగారం ఉంచాలన్న, భయం వేస్తుందని దయచేసి మా గ్రామం విషయంలో పోలీసు వారు మరింత శ్రద్ధ పెట్టాలని వారు కోరుకుంటున్నారు.

# గంగపుత్రులకు ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుంది-హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి,ఏప్రిల్ 26: మత్స్యకారులు రియల్ హీరోలని. గంగపుత్రులకు ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుంద ని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగాలపూడి అనిత అన్నారు. శనివారం నక్కపల్లి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటాం, అని హామీ ఇచ్చారు 2004లో వేట నిషేధ భృతి కింద 30 కేజీల బియ్యం మాత్రమే ఇచ్చే వారని, 2014లో టీడీపీ ప్రభుత్వం భృతిని రూ.4,000కి పెంచినదని ఆమె గుర్తు చేశారు. ఇప్పుడు నిషేధ భృతి 10 వేల నుంచి 20,000, వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో మత్స్యకారుల అభివృద్ధి కోసం ఫించన్, తుఫాను రక్షిత భవనాలు, కమ్యూనిటీ హాల్స్, చేపల ఎండబెట్టే ఫ్లాట్ ఫాంలు, సబ్సిడీ ఇంధనం, వలలు, పడవలు వంటి పథకాలు అం దించామన్నారు.అలాగే మత్స్యకారులకు గత ప్రభుత్వంలో మత్స్యకారులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. మత్స్యకార మహిళల కోసం అడ్డరోడ్డులో షెడ్ నిర్మాణం, మత్స్యకార పిల్లల కోసం త్వరలో జిల్లా కేంద్రం లో ఒక బి సి రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేస్తామని హెూం మంత్రి అనిత తెలిపారుకలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో వేట నిషేధ కాలంలో ఇచ్చే పరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 వేలకు పెంచిందని తెలిపారు, ప్రతి ఏటా ఏప్రిల్ – జూన్ మధ్య కాలంలో సముద్రంలో రెండు నెలలపాటు చేపల వేట నిషేధం అమలులో ఉంటుందన్మరు, జిల్లాలో నక్కపల్లి, పాయకరావు పేట, ఎస్. రాయ వరం, రాంబిల్లి, 12,644 మందిని అర్హులుగా గుర్తించమని వీరికి 25.288 కోట్ల రూపాయలు లబ్ధిదారులు ఖాతాల్లోకి నేరుగా జమ చెయ్యడం జరుగుతుం దాని ఆమె తెలిపారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొన్న ద్విచక్ర వాహనాం వ్యక్తి మృతి



గొలుగొండ ఏప్రిల్ 26 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు దీనికి సంబంధించి కృష్ణ దేవి పేట ఎస్సై వై తారకేశ్వరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి కృష్ణాదేవి పేట నర్సీపట్నం వెళ్లే మెయిన్ రోడ్డు వద్ద సెయింట్ ఆన్స్ స్కూల్ ప్రాంతంలో చిటికెల సూరిబాబు వయసు 3 8సంవత్సరాలు అనే వ్యక్తి తన ఇంటి నుండి రోడ్డు మార్గముకు వచ్చే సమయంలో అటుగా వచ్చే ఆర్టీసీ బస్సును బలముగా ఢీకొన్నారు ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి సంఘటన స్థలములో మృతి చెందినట్లు ఎస్సై వై తారకేశ్వరరావు అనంతరం కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లుతెలిపారు

# కింతాడ పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం.

**... అధ్యక్షునిగా కన్నూరు సూర్యనారాయణ.**



కే కోటపాడు ఏప్రిల్ 26 (మేజర్ న్యూస్) అనకాపల్లి జిల్లా మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం కె.కోట పాడు మండలం కింతాడ తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమయింది. పార్టీ సీనియర్ నాయకులు బత్తి వెంకటరమణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు బండారు అక్కన్నపాత్రుడు ఆధ్వర్యం లో టిడిపి క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్య నారాయణ అధ్యక్షతన(శుక్రవారం) రాత్రి ఎన్నికలు నిర్వహిం చారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడుగా కన్నూరు సూర్యనారాయణ–కె.ఎ స్.ఎన్–(కూండ్రపు వానిపాలెం), ప్రధాన కార్యదర్శిగా జోగ దేముడు (గొల్లలపాలెం), ఉపాధ్యక్షుడుగా బత్తి హనుమంత రావు(బత్తివానిపాలెం), కార్యనిర్వాహక కార్యదర్శిలు గా పారుపల్లి రామకృష్ణ (రామచంద్ర పురం), పైలా ముత్యాల నాయుడు (గొంపవానిపాలెం), బండారు సోమేశ్వరరావు(మెరక రామచంద్రపురం), కాదర్శులుగా బండారు విష్ణు సాయి ప్రణీత్ పాత్రుడు (కింతాడ), ఒమ్మి కృష్ణ (గొల్లల పాలెం), బోజంకి అచ్చం నాయుడు (రావులమ్మపాలెం), కోశా ధికారిగా కళ్లెంపూడి నారా యణ మూర్తి(జోగన్నపాలెం)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరిచే నాయకుడు కన్నూరు అప్పల నాయుడు ప్రమాణం చేయించారు. ఈ ఎన్నికలలో టీడీపీ యువ నాయకుడు బత్తి శ్రీను, జోగన్నపాలెం పాల సొసైటీ అధ్యక్షుడు బండారు అప్పలనాయుడు, కింతాడ ఎంపిటిసి మాజీ సభ్యుడు ఒమ్మి వెంకటరావు, బూత్ ఇన్చార్జీలు కుబిరెడ్డి సన్యాశి నాయుడు, కూండ్రపు సన్యాశి నాయుడు, బొట్ట ముత్యాల నాయుడు,బత్తి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పంచాయతీ గ్రామాల తెలుగుదేశం పార్టీ సభ్యులు, అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని పార్టీ శ్రేణులు శాలువాలు, కండువాలుతో సత్కరించి అభినందనలు తెలిపారు. కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి, కింతాడ కమిటీ నూతన అధ్యక్షుడు కన్నూరు సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

# పహాల్గం దాడులకు నిరసనగా రావికమతం లో శాంతి ర్యాలీ



రావికమతం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ : విహార యాత్రకు పహాల్గం వెళ్లిన ముస్లిం యేతర హిందువులను వెంటాడి చంపడాన్ని ఖండిస్తూ మండల కేంద్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ , వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు ఖండించారు. ఉదయం వర్కింగ్ జర్నలిస్టులు ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించి మానవారంగా ఏర్పడి దాడిని ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కనుగొని తక్షణం బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. రాత్రి కొవ్వొత్తుల తో శాంతి ర్యాలీ నిర్వహించి. దాడిలో మరణించిన యాత్రికలకు సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులను మట్టుపెట్టడంతో పాటు, ఉగ్రవాదన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ దేశానికీ తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల, బుచ్చయ్యపేట మండలాల విలేకరులతోపాటు, వైఎస్ఆర్సిపి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అంతమొందించాలి

అనకాపల్లి ఏపీయూడబ్ల్యుజే ప్రెస్ క్లబ్



అనకాపల్లి ప్రతినిధి,ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: అమాయక పర్యాటక ప్రజలను పొట్టన పెట్టుకున్న ఉగ్ర వాద మూకలను మట్టిపెట్టి ఇటు వంటి దుశ్చర్యలను పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఏపీడబ్ల్యూజే) ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ముందుగా ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మళ్ళ భాస్కరరావు, భీమరశెట్టి గణేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు చాగంటి సర్వారావు (అవ్వ), కార్యదర్శి భీమరశెట్టి నూకేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం నుంచి ర్యాలీగా చేరుకొని ఆర్డీవో కార్యాలయంలో ఏవో సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు మాట్లాడుతూ ఉగ్రవాదులు పర్యాటకులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇటువంటి దశ్చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదుల దుశ్చర్యల్లో మృతి చెందిన 28 మందికి మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తు న్నామన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకొని పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్ల భాస్కర్ రావు మాట్లాడుతూ.. పాకిస్తాను పాకిస్తాన్ ముష్కరులను ఉగ్రవాదం పేరుతో దాడులు పాల్పడిన ప్రతి ఒక్కరిని కూడా అంత ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకునే ఎటువంటి నిర్ణయానికైనా భారతీయులంతా మద్దతు ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శిలపరశెట్టి ప్రసాద్, కే. భానోజీరావు, యల్లపు రమణాజీ, చిన్ని శ్రీను, మూర్తి, కిరణ్, శివాజీ, ఎం. శ్రీనివాసరావు, మున్నా, నంబారు సత్యారావు, రవి, కర్రి గంగాధర్, రామచంద్రరావు, మణికుమార్, జనార్ధన్, ఫోటో జర్నలిస్టు రవ్వ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగ్ర దాడులకు నిరసనగా ర్యాలీ , మానవహారం.



పరవాడ, ఏప్రిల్26, మేజర్ న్యూస్:

ఏపీయూడబ్ల్యూజే పరవాడ ప్రెస్ క్లబ్, పరవాడ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, పరవాడ మండలం ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా తదితర సంఘాల ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్ర దాడులకు నిరసనగా లంకెలపాలెం జంక్షన్లో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదులు నశించాలని, ఉగ్రవాదులను అణిచివేయాలని, ఉగ్రవాదను తయారు చేస్తున్న పాకిస్తాన్ దేశంపై తగిన చర్యలు చేపట్టాలని అంటూ నిరసన వ్యక్తం చేశారు.భారత్ మాతకు జై అంటూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మృతుల కుటుంబాలకు సంఘీభావంగా కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం లంకెలపాలెం హై స్కూల్ రోడ్డు నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ లోకేష్ శివాజీ, పరవాడ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు ఎండి రాజు, పరవాడ మండలం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నారిపిన్నీ గణేష్, సభ్యులు విశ్వనాథం, కుమార్, జగదీష్, బాబు, మోహన్, కన్నబాబు, రాము, సంతోష్, టెన్ టీవీ మోహన్, రాధాకృష్ణ, ఈశ్వరరావు ,ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా హనుమాన్ శోభాయాత్ర



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్:పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ఎంపీ సీఎం రమేష్ ఆధ్వర్యంలో విజయ వంతంగా శోభాయాత్రను నిర్వహించారు. పట్టణంలో సుంకరమెట్ట జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన హనుమాన్ శోభాయాత్రను అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ రాములు వారి రథనికి కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి శోభా యాత్ర ను ప్రారంభించారు. దారి పొడుగున వేలాదిమంది భక్తులతో నడుచుకుంటూ జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ రామ కీర్తనలతో ఉత్సాహపరితంగా యువకులు నృత్యాలతో అట్టహాసంగా యాత్ర కొనసాగింది.కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు , బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ ,బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు విశ్వహిందూపరిషత్ నాయకులు మరియు జనసేన చోడవరం ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ప్రమాదాల నివారణ సాధ్యం



అనకాపల్లి ప్రతినిధి (రాంబిల్లి) ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:

అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, పంచదార్ల గ్రామపంచాయతీలో విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎస్ డి ఆర్ ఎఫ్ ఇనస్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో 16 మంది సిబ్బంది ఫిజికల్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరదలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు మరియు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు గ్రామాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు అవగాహన కలిగే విధంగా పలు రకాల మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు మాక్ డ్రిల్ కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విపత్కర సమయంలో ప్రమాదం నుంచి బయటపడేందుకు దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ అయేషా, నియోజవర్గ ప్రత్యేక అధికారి ఆర్.శిరీష రాణి, ప్రిన్సిపల్ డిపిఆర్సి ఇ.నాగలక్ష్మి, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో, పోలీస్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డెల్టా ప్రతిష్టాత్మక 75వ కార్యక్రమానికి స్వాగతం

**బొబ్బిలి, ఏప్రిల్ 26: మేజర్ న్యూస్:** డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తమంతట తామే నిర్వహిస్తున్న ఈ ఒకరోజు వృత్యంత శిక్షణ తరగతులు రాష్ట్ర స్థాయిలో విద్యారంగ చరిత్రలో మొట్టమొదటిసారిగా నిర్వహించబడుతున్నాయి. ఇంగ్లీష్ కాంప్రహెన్షన్, గ్రామర్ మరియు వొకాబులరీ, క్రియేటివ్ ఎక్స్ప్రె షన్స్.. అంశాలలో క్లిష్టతరంగా ఉన్న టాపిక్స్ పై సింపుల్ టీచింగ్ టెక్నిక్స్ పై అవగాహన మరియు డిస్కషన్ పద్ధతిలో కార్యక్రమం నిర్వహిం చబడు తుంది. విజయ నగరం జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యాల నాయు డు, బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే. మోహన్ రావు, విజ యనగరం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె.వి రమణ, వాసు విద్యా సంస్థల వ్యవస్థాపకులు రౌతు రామ్మూర్తి నాయుడు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం ప్రతినిధులు, హాజరవు తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుదూర ప్రాంతాల నుంచి ఆసక్తి గల ఇంగ్లీష్ టీచర్స్ విద్యార్థుల విద్యా ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని తమను తాము బోధన వ్యూహాలను మెరుగుపరుచుకోవడం కోసం ట్రైనింగ్ క్లాసులకు వస్తున్నారు. ఈ ట్రైనింగ్ క్లాసుల పరిశీలనకు మీకు మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామని విజయ్ మోహన్ తెలిపారు.

## విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయండి



**పార్వతీపురం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్** : మీరంతా మీ విధి నిర్వహణ సక్రమంగా చేసుకుని అంకిత భావంతో పనిచేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం వైకేయం కాలనీలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన అంగన్వాడి కార్యకర్తలకు, హెల్పర్లకు జాయినింగ్ ఆర్డర్ పత్రాలను అందజేశారు. ఎంపికైన వారిలో టీ. పద్మ (వీఆర్ పేట), రాజాన శివమ్మ(బాలగుడబ), గొళ్ళు గౌరీశ్వరి (చినబొండపల్లి), పాలకొండ వెన్నెల( పార్వతిపురం 25వ వార్డు రెల్లివీధి), రాజాన భవాని( 4వ వార్డు), కొండతామర లకుమా( సీతంపేట) ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరంతా ఎవరి ఒత్తిళ్లకు తలోగ్గ కుండా విధులు సక్రంగా చేసుకుని పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఎటువంటి సమస్యలున్న తక్షణమే సంబంధిత సూపర్వైజర్లకు, అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, రౌతు వేణుగోపాల్ నాయుడు, బోను దేవి చంద్రమౌళి, ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ కోరాడ నారాయణరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కిషోరి వికాసంపై సమ్మర్ క్యాంపైయిన్



**గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్:** కిషోరి వికాసంపై సమ్మర్ స్పెషల్ క్యాంపైయిన్ కార్యక్రమ మును ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరుగుతుందని కొమ రాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి వెల్లడించారు.మండల కేంద్రంలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంపైయిన్ కార్యక్రమంపై శనివారం ఐసిడిఎస్, వెలుగు వివోఏలు వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం గురించి తెలియజేసేందుకు ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు.అనంతరం ఐసిడిఎస్ పి ఓ సుగుణకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో బడికి వెళుతూ మధ్యలో మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాల్సి ఉందని పేర్కొన్నారు.కిషోర్ బాలి కలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాల ఎదిగేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గరుగుబిల్లి ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి,వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరు పతిరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది బి చిన్నమ్మి, చింతాడ ఉదయకుమారి పాల్గొ న్నారు.

## ఎల్విన్ పేట సీఐ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్::** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం, పహాల్గామ్ లో ఉగ్ర వాదులు పర్యాటకులపై చేసిన దాడులకు నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పోలీసులు అలర్ట్ అయ్యారు.ఈ మేరకు శనివారం సాయంత్రం నుంచి ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. హరి ఆధ్వర్యంలో పలుచోట్ల విస్తృత తనిఖీలను చేపట్టారు. క్షుణ్ణంగా వాహన తనిఖీలను చేపట్టి ప్రయాణికులు ఎక్కడినుంచి ఎక్కడికి వెళ్తున్నారో వారి బ్యాగులలో విస్తృతంగా తనికీలను చేపట్టారు. అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ తనికీలలో సబ్ ఇన్స్పెక్టర్ బి.శివప్రసాదరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.